# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 123 | హైదరాబాద్ | శనివారం 01-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

## నేటి భారతం

- పూర్వాశ్రమంలో అద్భుతమైన వినోద సాధనాలు..
  నాటకాలు, నాటికలు, అందులో సాంఘిక, పౌరాణికాలు..
  హరికథలు, బుర్ర కథలు, ఒగ్గు కథలు, బొమ్మలాటలు..
  వీధి నాటకాలు, మేళతాళాలతో భజనలు..
  ఇవన్నీ సంస్కృతిని ప్రతిబింబించేవి..
  నాగరికతను నేర్పించేవిగా ఉండేవి..
  మనిషి జీవితాన్ని మేళవిస్తూ మనతో మమేకం అవుతూండేవి..
- బండ్లు కట్టుకుని పక్కూరికి పోయి చూసేవాళ్ళు..
  మరి ఇప్పుడు..?
  సాంకేతికత పెరిగాక.. ఉన్నమతి పోయే..
  చంద్రమతి అనే సామెత నిజమౌతోంది..
  సినిమాలు, టీవీ షోలు, సోషల్ మీడియా..
  ఒక్కటేమిటి నా సామిరంగా వేళల్లో పుట్టుకొచ్చాయి..
- మనిషి జీవితాన్ని, సమాజాన్ని సర్వనాశనం చేయడానికి..
- మేలుకో సమాజమా.. నిన్ను నువ్వు రక్షించుకో..



11లో

### మొంథా తుపాను కారణంగా
# 12 జిల్లాల్లో తీవ్ర నష్టం

- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలన్న ముఖ్యమంత్రి
- ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకోమన్న రేవంత్ రెడ్డి
- వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం

### మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన
## అజారుద్దీన్..
### అల్లా పేరు మీద ప్రమాణం



11లో

- రాజ్‌భవన్‌లో అజారుద్దీన్ ప్రమాణం
- ప్రమాణస్వీకారం చేయించిన రాష్ట్ర గవర్నర్
- హాజరైన రేవంత్ రెడ్డి, మంత్రులు

### శత్రువుల ఇంట్లోకి చొరబడి
## మరీ కొడతాం..
### ప్రధాని మోదీ హెచ్చరిక

- సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని ప్రసంగం
- 'ఆపరేషన్ సింధూర్'తో భారత్ శక్తి ఏంటో ప్రపంచానికి తెలిసిందన్న మోదీ
- గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను విస్మరించాయని విమర్శ
- దేశంలో నక్సలిజాన్ని చాలా వరకు నియంత్రించామని వెల్లడి
- చట్టవిరుద్ధ చొరబాటుదారులందరినీ ఏరివేస్తామని ప్రతిజ్ఞ



11లో

### జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి
## మాగంటి సునీతపై కేసు

- పార్టీ గుర్తుతో ఓటర్ స్లిప్పులు పంచుతున్నారని ఆరోపణ
- రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి
- ఆర్వో ఆదేశాలతో కేసు నమోదు చేసిన బోరబండ పోలీసులు



11లో



11లో

### శ్రీ వర్షిత ది
## ఆత్మహత్యేనా ?

- విద్యార్థిని శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన కవిత
- శ్రీ వర్షిత మృతిపై సిట్ విచారణకు డిమాండ్
- ప్రభుత్వం, మంత్రి పొన్నం ప్రభాకర్‌పై తీవ్ర విమర్శలు

# వినోదమా..? విలువల పెత్తనమా..?


12లో




వినోదం కోసమో విజ్ఞానం కోసమో ఒక టీవీ ప్రోగ్రామ్ చూస్తాం.. కానీ ఇలాంటి ప్రోగ్రాం మనకు ఏమిస్తుందో అర్థం కాకుండా ఉంది.. ఈ ప్రోగ్రాం చూసి, గొడవపడాలా..? కక్షలు పెంచుకోవాలా..? మోసం చేయడం నేర్చుకోవాలా..? స్వార్థపూరిత మనస్తత్వం అలవర్చుకోవాలా..? లేక అక్రమ సంబంధాలు పెట్టుకోవాలా..? పెళ్ళైనా సరే వేరే మొగవాడితో స్నేహం చేయాలా..? ఏమిటీ దౌర్భాగ్యం.. ఇలాంటి కోవలోకే వస్తుంది తెలుగు బిగ్ బాస్ షో.. యువసామ్రాట్ అక్కినేని నాగార్జున ప్రస్తుత సీజన్ ప్రోగ్రాంను హోస్ట్ చేస్తున్నాడు.. బిగ్ బాస్ అన్ని భాషల్లోనూ ప్రసారం అవుతోంది.. ఆయా భాషలకు సంబంధించిన ప్రముఖ ఆర్టిస్టులు ఆ షోని హోస్ట్ చేస్తున్నారు.. బాగానే వుంది.. మంచి రేటింగ్ తో కార్యక్రమం సాగుతోంది.. నిర్వాహకులకు దండిగానే పైకం వస్తోంది.. కానీ ఆ షోలో చేస్తున్న వెకిలి చేష్టలు ఏమిటి..? విరక్తి కలిగించే వల్గర్ ప్రవర్తనలు, బూతులు ఏమిటి..? సమాజానికి ఏమి అందించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు..? ఇప్పటికే కన్నడ భాషలో ఈ కార్యక్రమాన్ని నిలిపివేశారు.. అక్కడి ప్రజలు కాస్త విజ్ఞులు కాబట్టి మేలుకున్నారు.. తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలి అనుకున్నారు.. అయితే తెలుగులో పరిస్థితి ఏమీ మారలేదు.. సీపీఐ నారాయణ లాంటి మేధావి సైతం బిగ్ బాస్ అనే ప్రోగ్రాం బహిరంగ వ్యభిచారం.. దీన్ని బ్యాన్ చేయాలి.. హోస్ట్ నాగార్జునను, నిర్వాహకులను కఠినంగా శిక్షించాలి.. అని డిమాండ్ చేస్తున్నారంటే ఈ కార్యక్రమం ఎంత దరిద్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.. ఎంత అభ్యంతరకరంగా ఉందో కూడా అర్థం చేసుకోవచ్చు..

### తుపాను నష్టంపై ప్రధాని మోదీతో
## వ్యక్తిగతంగా మాట్లాడతా

- మొంథా తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- తుపాను నష్టంపై కేంద్రానికి తక్షణ నివేదికకు ఆదేశం
- శాటిలైట్ చిత్రాలతో నీటమునిగిన పొలాల గుర్తింపు
- యుద్ధప్రాతిపదికన పొలాల నుంచి నీటిని మళ్లించాలని సూచన
- తుపాను విధుల్లో ఉత్తమ సేవలు అందించిన 100 మందికి సన్మానం



11లో

భారత శక్తి

# సిక్స్టీ సెవన్ ఇయర్ గురించి తెలుసా

67 (సిక్స్-సెవెన్) 2025 సంవత్సరపు 'వర్డ్ ఆఫ్ ది ఇయర్' గా ఎందుకు ఎంపికైంది? ఎందుకో తెలుసా..? అనుకోని విధంగా, డిక్షనరీ.కామ్ '67' (అవును, కేవలం ఒక సంఖ్య)ను 2025 సంవత్సరపు పదంగా ప్రకటించింది. ఈ విచిత్రమైన ఎంపిక కేవలం ఒక అంకె కంటే ఎక్కువే. ఇది జెన్ జి ఇంటర్నెట్ సంస్కృతికి ఒక చిహ్నం, మీమ్-ఆధారిత స్లాంగ్‌కు అసంబద్ధమైన హాస్యం డిజిటల్ వ్యక్తీకరణలో ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో తెలిపే భాషా సంకేతం. ఎలా పలుకుతారు..? ఈ పదాన్ని "సిక్స్-సెవెన్" అని పలుకుతారు ? ఎప్పుడూ "సిక్స్టీ-సెవెన్" అని కాదు ? మరియు దీనికి ఒకే ఒక స్పష్టమైన అర్థం లేదు. అయినప్పటికీ, సోషల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు గేమింగ్ ప్రపంచంలో దీని వైరల్ వ్యాప్తి కారణంగా, ఇది ఒక భావోద్వేగానికి, ఒక ××'వైబ్'××కు లేదా ఒక పంచ్‌లైన్‌కు సంక్షిప్త రూపంగా మారింది. '67' ఎందుకు ఎంపికైంది? మూలాలు మరియు పాప్ కల్చర్ సంబంధాలు:. స్క్రిల్లా యొక్క 2024 ట్రాక్ "డూట్ డూట్ (6 7)" తో దీనికి సంబంధం ఉండవచ్చు. ఎన్‌బీఏ స్టార్ లామెలో బాల్ 6 అడుగుల 7 అంగుళాల పొడవు ఉండటం దీనికి మరొక కారణంగా భావిస్తున్నారు. యువతకు సంబంధించిన బాస్కెట్‌బాల్ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, "ది 67 కిడ్" అని పిలువబడే ఒక వైరల్ వ్యక్తి దీనిని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. యువతల వినియోగం. యువకులు మరియు పిల్లలు సాధారణ సంభాషణలలో '67' ను జోడించడం ప్రారంభించారు. ఈ ఏడాది వర్డ్ ఆఫ్ ది ఇయర్.. 67. ఆశ్చర్యపోతున్నారా.. అవును ఈ నంబరే ఈ 2025 వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. అయితే టీనేజర్లు ఎక్కువగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారట. టీచర్లు కూడా టీనేజీ యువత దీన్ని వాడకుండా ఉండాలంటే ఏం చేయాలని అని టిప్స్ అడుగుతుండటం గమనార్హం. అయితే ఈ పదంపై పెద్దలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్థం లేని పదాలు ఉపయోగిస్తూ భాషను నాశనం చేస్తున్నారని అంటున్నారు. అయితే అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాట నుంచి ఈ పదం పుట్టిందని చెబుతున్నా.. దీనికి సరైన అర్థం మాత్రం చెప్పలేకపోతున్నారు. ప్రతి సంవత్సరం డిక్షనరీ.కామ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో ఈసారి ఒక సంఖ్యకి చోటు దక్కింది. అదే "67". అవును, మీరు సరిగ్గానే చదివారు. ఒక సంఖ్యే ఈసారి వర్డ్ ఆఫ్ ది ఇయర్ పదంగా ఎంపికైంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ముఖ్యంగా టిక్ టాక్, మీమ్స్ లో "67" అనే పదం 2024 చివరి నాటికి ఒక స్లాంగ్‌గా విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. జెన్ ఆల్ఫా అనే కొత్త తరానికి ఇది ఓ మంత్రంలా మారింది. ముఖ్యంగా పాఠశాలల్లో, చాట్‌లలో, వీడియోల్లో ఎక్కడ చూసినా "67" అనేది వినిపించేది. ఈ స్లాంగ్ మొదటగా స్క్రిల్లా అనే సంగీత కళాకారుడు రూపొందించిన అనే పాట నుంచి పుట్టుకొచ్చిందని చెబుతున్నారు. ఆ పాట తర్వాత బాస్కెట్‌బాల్ మీమ్స్, ది 67 కిడ్ పేరుతో వైరల్ అయిన పిల్లవాడు వంటి అనేక సన్నివేశాలు ఈ పదాన్ని గ్లోబల్ ట్రెండ్‌గా మార్చాయి. మిలీనియల్స్, జనరేషన్ జడ్ యువత.. టీనేజీలో ఉన్న సమయంలో.. కామిక్స్ బుక్స్, కొన్ని కార్టూన్ షోల ట్రెండ్ నడిచేది. కానీ జనరేషన్ ఆల్ఫాకి వచ్చేసరికి పూర్తిగా మారిపోయింది. అసలు ట్రెండ్ ఎందుకు నడుస్తుందో.. దానర్థం ఏంటో కూడా చాలా మందికి తెలియట్లేదు. తాజాగా టీనేజర్లు ఎక్కువగా ఏ పదం వాడుతున్నారో తెలిసిపోయింది. ఈ మేరకు ప్రముఖ ఆన్‌లైన్ డిక్షనరీ వెబ్‌సైట్ 'డిక్షనరీ.కామ్'.. 67 నంబర్‌ను 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటించింది. ఈ నంబర్ టీనేజీ యువకులకు.. టీనేజ్‌లోకి అడుగుపెట్టబోతున్న నోళ్లలో తెగనానుతోందట. అయితే దీనిపై మాత్రం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. 30 ఏళ్లు పైబడిన జనరేషన్ వై, జెన్‌జీ.. అసలు దీని అర్థం ఏమిటని ఆశ్చర్యపోతున్నారు. 67 నంబర్‌ను డిక్షనరీలో చేర్చడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలం పిల్లలు ఇంటర్నెట్‌లో వేసే జోకులు.. ఇంగ్లీష్ భాషనే నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. ఇక్కడ ఇంకో ట్విస్ట్, 67ను.. కలిపి చదవకూడదట. 'సిక్స్‌సెవెన్' అని చదవాలట. వింతగా అనిపిస్తోంది కదూ! జెనరేషన్ ఆల్ఫా అంటే 2010 నుంచి 2025 మధ్య జన్మించినవారు. ఈ జెన్ ఆల్ఫా.. 67 పదాన్ని ఎందుకు విపరీతంగా వాడుతున్నారో అర్థంకాక పెద్దలు తలపట్టుకుంటున్నారు. ఎందుకిలా చేస్తున్నారో క్లారిటీ లేదు. అయితే కొందరు మాత్రం దీనికి ఏ అర్థం లేదని.. ఏదో ఊరికే అలా వాడేపదం అని అంటున్నారు. కాగా, దీనిని నిర్వచించడం కష్టమని అని చెప్పిన డిక్షనరీ.కామ్.. ఇది రెండు చేతులతో చేసే సంజ్ఞ అని తెలిపింది. అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాడిన డ్రిల్ సాంగ్ డూట్ డూట్ నుంచి ఆనీనీబి నుంచి ఈ పదం పుట్టినట్లు చెప్పింది. స్క్రిల్లా పాడిన డ్రిల్ పాటలో 67 నంబర్.. హుక్ వర్డ్‌గా వినిపిస్తుంది. బహుశా అప్పటి నుంచే ఈ నంబర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా, టీనేజీ యువత 67ను విపరీతంగా ఉపయోగిస్తుండటంతో.. దీన్ని ఎలా ఆపాలి అంటూ ఉపాధ్యాయులు నెట్టింట్లో పోస్టులు పెడుతుండటం గమనార్హం. పలువురు స్పందిస్తూ.. టిప్స్ కూడా చెబుతున్నారు. కాగా, 67 నంబర్ మాత్రమే కాకుండా ఆరాఫార్మింగ్, బ్రోలిగార్కీ , ట్రాడ్‌వైఫ్, క్లాంకర్ , జెన్ జీ, కిస్‌కామ్, డైనమైట్ ఎమోజీ, ఓవర్‌టూరిజం వంటి పదాలతో పాటు ట్రంప్ ఆడుతున్న టారిఫ్ గేమ్ లోంచి టారిఫ్ కూడా.. 2025కి వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా పోటీ పడ్డాయి. కానీ 67 నంబర్ ముందు నిలబడలేకపోయాయి. ఈసారి నంబర్.. వచ్చే ఏడాది ఎమోజీలను కూడా వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రకటిస్తారేమో అని నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు. డిక్షనరీ.కామ్ ప్రకార "67" అనేది ఒక అర్థం లేకపోయినా, అందరికీ అర్థమయ్యే పదం అని పేర్కొంది. ఇది సాధారణంగా బనీ-బనీ, ఏదో మధ్యస్థం వంటి భావాన్ని వ్యక్తం చేస్తుంది. అయితే, దీని అసలు అర్థం అస్పష్టతగా ఉంది. "67" అనేది ఒక నిర్దిష్ట అర్థం లేని, సందర్భానుసారం మారే పదంగా మారింది. మొత్తానికి, ఈ "67" అనేది కేవలం ఒక సంఖ్య కాదు.. అది జనరేషన్ ఆల్ఫా తమదైన రీతిలో ప్రపంచాన్ని ఎలా నిర్వచిస్తుందో తెలిపే భాషా ప్రకటన. ఇది ఒక ట్రెండ్ మాత్రమే కాదు.. డిజిటల్ కమ్యూనికేషన్‌లో కొత్త మలుపు. ======================

# పాత జిల్లాలోనే కలిపేయండి

కర్నూలు, అక్టోబరు 31,

ఏపీలో జిల్లాల పునర్విభజన వేళ డోన్ నియోజకవర్గ ప్రజలు తమను నంద్యాల నుంచి కర్నూలు జిల్లాలో కలపాలని కోరుతున్నారు. వైద్య, ఉపాధి అవసరాలకు కర్నూలు దగ్గరగా ఉండటమే దీనికి కారణం. గతంలోనూ కర్నూలు జిల్లాలోనే ఉన్న డోన్ వాసులు, ఈ మార్పు తమకు సౌకర్యంగా ఉంటుందని చెబుతున్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కూడా ఈ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఏపీలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్విభజన, మండలాల పునర్విభజనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో డిమాండ్ తెరపైకి వచ్చింది. తమను నంద్యాల జిల్లా నుంచి తీసుకెళ్లి కర్నూలు జిల్లాలో కలిపేయాలని డోన్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. డోన్ నియోజకవర్గం నంద్యాల జిల్లాలో కలపడాన్ని అక్కడి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గతంలో డోన్ నియోజకవర్గం కర్నూలు జిల్లాలోనే ఉండేది. దీంతో డోన్ వాసులు చిన్న అనారోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర పరిస్థితులు ఎదురైనా కర్నూలులోని పెద్దాసుపత్రికి వెళ్లేవారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, నిరుద్యోగులు, కూలీలు కూడా ఉపాధి, ఉద్యోగాల కోసం కర్నూలుకు వెళ్లేవారు. అయితే గత ప్రభుత్వ హయాంలో నంద్యాల జిల్లాలోకి విలీనం అయింది. ఈ మార్పును వ్యతిరేకిస్తూ అప్పట్లోనే ప్రజలు అనేక విజ్ఞప్తులు చేశారు. డోన్ నియోజకవర్గ ప్రజలు తమ ప్రాంతాన్ని కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతున్నారు. 2 లక్షలకు పైగా ఓటర్లున్న ఈ నియోజకవర్గంలో, డోన్ పట్టణ, మండలాల నుంచి 90 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. చారిత్రాత్మకంగా, డోన్ ప్రాంతం నుంచి ఎన్నికైనవారు రాష్ట్ర, కేంద్ర మంత్రి పదవులు కూడా చేపట్టారు. ప్రస్తుతం, డోన్‌ను కర్నూలు జిల్లాలో కొనసాగించాలని కోరుతున్నారు. డోన్ నుంచి కర్నూలుకు హైవే మార్గంలో కేవలం 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.. 50 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. అయితే నంద్యాల జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 90 కిలోమీటర్లు ప్రయాణించి గంట నుంచి గంటన్నర సమయం పడుతుంది. డోన్ ప్రాంత ప్రజలు వైద్య అవసరాల కోసం, ఉపాధి అవకాశాల కోసం కర్నూలు దగ్గరగా ఉండటంతో అక్కడికే వెళ్లడం సౌకర్యంగా ఉందంటున్నారు. నంద్యాలకు కేవలం జిల్లా అధికారులతో పనులుంటేనే వెళ్తున్నారట. ప్యాపిలి మండల ప్రజలు కూడా తమ ప్రాంతాన్ని కర్నూలు జిల్లాలోనే ఉంచితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. డోన్, ప్యాపిలి ప్రాంతాల ప్రజల్లో 95 శాతం మందికి పైగా తమ ప్రాంతాలను కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలని కోరుతున్నారు. డోన్ ప్రజలు కోరుకున్నట్లుగానే కర్నూలు జిల్లాలో విలీనం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో కూడా హామీ ఇచ్చామని.. ఇప్పటికే జిల్లాల పునర్విభజనపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం, ముఖ్యమంత్రికి సైతం లేఖను అందజేశామని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ లోపు ఈ జిల్లాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నారు. మరి డోన్‌వాసుల రిక్వెస్ట్‌ను పరిగణలోకి తీసుకుంటారలో లేదో చూడాలి. మరి డోన్ ప్రజల రిక్వెస్ట్‌పై ప్రభుత్వం, కేబినెట్ సబ్ కమిటీ ఎలా స్పందిస్తుందో చూడాలి. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని డోన్‌వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## లోకేష్ పేరును
# వదలని సైబర్ చీటర్స్

విజయవాడ, అక్టోబరు 31,

సైబర్ నేరాల తీరు మారుతోంది. ఇప్పటివరకు సామాన్యులే టార్గెట్ అయ్యేవారు. ఇప్పుడు సెలబ్రిటీలను సైతం వదలడం లేదు. వీఐపీల పేర్లు, ఫోటోలు వాడుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. మొన్న మధ్యన రాయలసీమ జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యే ఒకరిని టార్గెట్ చేసి కోటి రూపాయలకు పైగా వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్ పేరుతో 57 లక్షల రూపాయలు కొల్లగొట్టేశారు. దీంతో రంగంలోకి దిగిన ఏపీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇది సంచలన అంశంగా మారింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీకి చెందిన ఓ వ్యాపారికి.. మంత్రి నారా లోకేష్ ప్రొఫైల్ పిక్చర్ గా ఉన్న ఓ వాట్సప్ నుంచి సమాచారం వచ్చింది. కీలకమైన ప్రాజెక్టులకు డబ్బు అవసరం ఉందని చెప్పి.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ఫోన్ కాల్ చేసి అచ్చంగా మంత్రిగా మాట్లాడారు. అయితే అది నిజమేనని భావించిన సదరు వ్యాపారి పలు విడతల్లో 57 లక్షల రూపాయల వరకు అలా బెదిరించిన వ్యక్తులకు పంపించాడు. చివరకు ఇది మోసంగా భావించి ఏపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి ప్రధాన నిందితుడు రాజేష్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో హైదరాబాదులో సాయి శ్రీనాథ్, సుమంత్ అనే ఇద్దరు వ్యక్తులను హైదరాబాదులో అరెస్టు చేశారు. ఈ ఘటన వెనుక పెద్ద ముఠా హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలను టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. కొద్ది రోజుల కిందట ఖమ్మం జిల్లా టిడిపి నేతలను ఇలానే సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేరుతో వాట్సాప్ కాల్ చేశారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధికి నిధులు కావాలని.. అందుకు విరాళాలు అందించాలని కోరడంతో కొందరు నేతలు నగదు పంపించారు. అదే సమయంలో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ ఎన్నికల్లో బీఫారాలు కావాలంటే కొంత మొత్తం చెల్లించాలని కోరడంతో.. రెండోసారి కూడా సదరు నేతలు నగదు జమ చేశారు. అమరావతి వస్తే పార్టీ అధినేత చంద్రబాబుతో బీఫారాలు ఇప్పిస్తామని నమ్మబలికారు. విజయవాడలో వారి పేరుతో హోటళ్లు కూడా బుక్ చేశారు. దీంతో ఇది నిజమని నమ్మిన నేతలు విజయవాడ వెళ్లి హోటల్లో దిగారు. అయితే అక్కడ బిల్లు చెల్లించే క్రమంలో వివాదం జరిగింది. తాము సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డామని గుర్తించిన సదరు నేతలు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేశారు. బయటకు చెబితే పరువు పోతుందని భావించారు. ఇంకోవైపు రాయలసీమ జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యే ఒకరు హైదరాబాదులో ఇలానే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డారు. అయితే ఇప్పుడు మంత్రి నారా లోకేష్ పేరు చెప్పి సైబర్ నేరానికి పాల్పడడంతో పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందుకే కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## జగన్ నేతలకు
# అల్టిమేటం జారీ చేశారా



విజయవాడ, అక్టోబరు 31

వైసీపీ అధినేత జగన్ పార్టీనేతలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. ఎవరికి వారే నిర్ణయాలు ప్రకటించడం ఇప్పుడు పార్టీలోనే కాదు రాజకీయంగా కూడా చర్చనీయాంశమైంది. ప్రాంతీయ పార్టీ అంటే అధినేత ఆలోచనలను పసిగట్టి నేతలు మసులుకోవాల్సి ఉంటుంది. అయితే కొందరు నేతలు కట్టు తప్పుతున్నారని పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. జగన్ ఆలోచనల ప్రకారం నేతలు నడుచుకోవడం లేదనడానికి ఇటీవల జరిగిన అనేక ఘటనలు ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. జగన్ ఆంధ్రప్రదేశ్ కు దూరంగా ఉండటంతో పాటు నేతలతో తరచూ సమావేశాలు కాకపోవడం వల్లనే ఈ రకమైన ఇబ్బందులు పార్టీలో తలెత్తుతున్నాయన్నది వాస్తవం. అందుకే ఆయన కనిపించరట 2019 ఎన్నికలకు ముందు... 2019 ఎన్నికలకు ముందు.. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట వేదవాక్కుగా నడిచేది. ఏ నిర్ణయమైనా అంతసులువుగా బయటకు చెప్పే వారు కాదు. కేవలం సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రమే జగన్ తో మాట్లాడి వచ్చిన తర్వాత పార్టీ, ప్రభుత్వ ఆలోచనను ప్రజల ముందుంచేవారు. ఇక 2019 ఎన్నికల్లో పూర్తిగా జగన్ ఫొటోతోనే గెలిచామన్న భావనలో ఉన్న నేతలు పార్టీ నిర్ణయాలను తప్పుపట్టే సాహసం చేసేవారు కాదు. అందులో నిజం ఉందని చాలా మంది బహిరంగంగా అంగీకరించేందుకు కూడా మొహమాట పడేవారు కాదు. కాని ఎప్పుడైతే జగన్ అధికారానికి దూరమయ్యారో అప్పటి నుంచి అధినేతను కూడా లెక్క చేయని పరిస్థితి నేతల్లో కనిపించడం పార్టీ నాయకత్వంలో ఆందోళన కలిగిస్తుంది. అమరావతి రాజధాని విషయంలోనూ అదే జరిగింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులను జగన్ స్వయంగా అసెంబ్లీలో ప్రకటించారు. గత ఎన్నికల్లో అదే నినాదంతో వెళ్లారు. కానీ ప్రజలు ఆదరించలేదు. అయితే ఓటమి తర్వాత అమరావతిని రాజధానిగానే ఉంచుతామని ఇప్పుడు చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ కూడా అమరావతి విషయంలో తమ పార్టీ నిర్ణయం తప్పేనని అంగీకరించడం చర్చ జరుగుతోంది. ఇక విశాఖకు గూగుల్ డేటా సెంటర్ విషయంలోనూ తొందరపడి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కానీ జగన్ మాత్రం గూగుల్ సెంటర్ ఏపీకి రావడం మంచిదేదని చెప్పారు. అలాగే ఇప్పుడు విపత్తుల సమయంలోనూ ఎలాంటి ప్రకటనలు ఎవరూ చేయవద్దని, జగన్ మాత్రమే ప్రకటిస్తారని పార్టీ నాయకత్వం నేతలకు అల్టిమేటం ఇచ్చినట్లు తెలిసింది. మరి నేతలు నాయకత్వం మాటలు విని మౌనంగా ఉంటారా? లేదా? అన్నది చూడాలి.

# బయట పడుతున్న నకిలీ నెయ్యి లెక్కలు

తిరుమల, అక్టోబరు 31,



మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సన్నిహితుడు చిన్న అప్పన్న అరెస్ట్ తో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. అప్పన్న రిమాండ్ రిపోర్టులో కుట్ర కోణాలను సిట్ ప్రస్తావించింది. కల్తీ నెయ్యి కేసులో అప్పన్నను 24వ నిందితుడిగా చేర్చింది. టీటీడీ కొనుగోళ్ల విభాగం జనరల్ మేనేజర్ ను 2022 లో అప్పన్న సంప్రదించాడు. టీటీడీకి నెయ్యి సరఫరా చేసే అన్ని కంపెనీల వివరాలను తీసుకున్నాడు. టీటీడీ నుంచి సేకరించిన వివరాల ఆధారంగా భోలే బాబా డైరీ యాజమాన్యానికి అప్పన్న ఫోన్ చేశారు. బోలే బాబా కంపెనీ ప్రతినిధి పీపీ శ్రీనివాస్‌కు కాల్ చేశాడు. టీటీడీకి సరఫరా చేసే ప్రతి కిలో నెయ్యిపై రూ.25 కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఇందుకు భోలే బాబా డైరీ యాజమాన్యం కమీషన్ ఇవ్వడానికి నిరాకరించింది. బోలేబాబా డైరీని అనర్హులుగా ప్రకటించేలా చేయడానికి అప్పన్న కుట్ర చేశాడు. బోలేబాబా డైరీ తనిఖీలు చేయాలంటూ టిటిడి ప్రొక్యూర్ మెంట్ జీఎమ్ పై ఒత్తిడి తెచ్చాడు. భోలే బాబా డైరీని అనర్హులుగా ప్రకటించే ప్రయత్నంలో డైరీకి వ్యతిరేకంగా అజ్ఞాత వ్యక్తులతో పిటిషన్లు వేయించాడు. అప్పన్న ఒత్తిడి తేవడం.. కుట్రలతో బోలేబాబా డైరీ నుంచి నెయ్యి సేకరణను టీటీడీ నిలిపివేసింది. భోలే బాబా డైరీ టెండర్ల నుంచి తొలగిపోవడంతో ఆ స్థానంలో ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రవేశించింది. బోలేబాబా డైరీ కంటే కిలో కు రూ.138 ఎక్కువ కోట్ చేసింది ప్రీమియర్ అగ్రిఫుడ్స్. పోటీ లేకపోవడంతో టీటీడీ నుంచి నెయ్యి సరఫరా కాంట్రాక్టును అగ్రిఫుడ్స్ దక్కించుకుంది. చిన్న అప్పన్నకు రూ.50 లక్షల వరకు ముడుపులు ముట్టినట్లు విచారణలో సిట్ అధికారులు గుర్తించారు. ప్రీమియర్ ఆల్ఫా కంపెనీ సంబంధం ఉన్న హవాలా ఏజెంట్ ద్వారా అప్పన్నకు చేరినట్లు విచారణలో బయటపడింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రమోటర్లతో అప్పన్న నిరంతరం సంప్రదించినట్లు అధికారులు గుర్తించారు. అప్పన్న బ్యాంకు లావాదేవీలను పరిశీలించి అక్రమాల నిగ్గు తేల్చింది సిట్. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసులో కుట్రను ఛేదించేందుకు అప్పన్నను సిట్ కస్టడీకి కోరనుంది. మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అక్రమాలను సిట్ గుర్తించింది. భోలే బాబా, ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, వైష్ణవి డైరీ నెయ్యి నమూనాలను పరీక్షించాలని 2022 లో అదేశాలు జారీ చేసింది. ఛైర్మన్ ఆదేశాలతో నెయ్యి నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐ-మైసూరుకు టీటీడీ పంపింది. మైసూర్ సీఎఫ్ టిఆర్ఐ ల్యాబ్ నివేదికల్లో నెయ్యిలో వనస్పతి కల్తీలు ఉన్నట్లు నిర్ధారించారు. ల్యాబ్ నివేదికల్లో నెయ్యి కల్తీని ధృవీకరించినా అధికారులు చర్యలు తీసుకోలేదు. కల్తీ నెయ్యి గుర్తించినప్పటికీ కూడా 2022-2024 మధ్య కొనసాగిన నెయ్యి సరఫరా కొనసాగింది. రెండేళ్ల పాటు రూ.250 కోట్ల విలువైన 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా అయినట్టు సిట్ అధికారులు తెలిపారు. గుత్తేదారు కల్తీ నెయ్యి సరఫరా ద్వారా కిలోకు కిలో సుమారు రూ.250 చొప్పున లాభాలు ఆర్జించినట్లు సిట్ గుర్తించింది. అప్పన్న విచారణతో వెలుగుచూసిన అంశాలతో మరికొందరిని నిందితులుగా చేర్చింది సిట్. మాజీ టీటీడీ ఛైర్మన్ పిఎ చిన్న అప్పన్నతో సహా తొమ్మిది మందిని కొత్త నిందితులుగా చేర్చింది. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసులో మున్ముందు ఇంకెన్ని సంచలన విషయాలు బయటపడుతాయో వేచి చూడాలి

# సత్యసాయి శత జయంతి వేడుకలు.. ప్రభుత్వం నిర్వహిస్తే తప్పేంటి.. హైకోర్టు వార్నింగ్

అనంతపురం, అక్టోబరు 31,

పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. లౌకిక దేశంలో మతపరమైన వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై పటిషనర్ అభ్యంతరం తెలిపారు. అయితే సత్యసాయి ట్రస్ట్ చేసిన ప్రజా సేవలను పరిగణనలోకి తీసుకుని గౌరవించడంలో తప్పేముందని సూటిగా ప్రశ్నించింది. పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని లేదంటే ఖర్చులు విధిస్తూ.. వ్యాజ్యాన్ని కొట్టివేస్తామని వార్నింగ్ ఇచ్చింది పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. నవంబరు 23న జరిగే ఈ వేడుకలకు హాజరు కావాలని.. ఇప్పటికే ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, మంత్రులకు.. శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆహ్వానాలు అందజేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ కూడా హాజరు కానున్నారు. అయితే ఈ ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంపై ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భారత హేతువాద సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని ఆపాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు. ప్రభుత్వ నిధులను ఇలా మతపరమైన కార్యక్రమాలకు మళ్లించడానికి వీలు లేదంటూ ఆ పిటిషన్‌లో అభ్యంతరం తెలిపారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు పటిషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది.సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్రప్రభుత్వం అధికారిక వేడుకగా నిర్వహిస్తే తప్పేముందని భారత హేతువాద సంఘాన్ని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. సత్యసాయి ట్రస్ట్ ద్వారా మూడు జిల్లాలకు తాగునీరు అందించారని.. ఈ విషయం రాష్ట్రానికి వచ్చిన కొత్తలో తన సహచరుల ద్వారా తనకు తెలిసిందని జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. అంతే కాకుండా ఆసుపత్రులు, విద్యాసంస్థలు సైతం స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారని పిటిషనర్‌కు ఈ సందర్భంగా హైకోర్టు గుర్తుచేసింది. ఇలాంటి విశిష్ట వ్యక్తులను గౌరవించడంలో తప్పేముందంటూ వెంకట సుబ్బయ్యను సూటిగా ప్రశ్నించింది. తాను



దాఖలు చేసిన పిల్‌ను వెంకట సుబ్బయ్య వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. లేకుంటే ఖర్చులు విధించి పిల్ కొట్టేస్తామని వార్నింగ్ ఇచ్చింది. నిజంగా ప్రజా ప్రయోజనం ఉన్న వ్యాజ్యాలపై దృష్టి సారించాలని హితవు పలికింది. విచారణ సందర్భంగా భారత హేతువాద సంఘం తరఫున వాదించిన న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్.. లౌకిక రాజ్యంలో మతపరమైన కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు వినియోగించడానికి వీలు లేదన్నారు. దీనికి ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్ ప్రణతి కౌంటర్ వాదనలు వినిపించారు. వివిధరకాలుగా ప్రజా సేవ చేసిన 22 మంది వ్యక్తుల జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కోర్టుకు నివేదించారు. సత్యసాయి నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో పలు సామాజిక సేవలు అందుతున్నాయని వెల్లడించారు. శ్రీసత్యసాయి సేవలను పరిగణనలోకి తీసుకొని జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.. సరైన అధ్యయనం చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఎలా జారీ చేస్తుందని పిటిషనర్‌ను ప్రశ్నించారు.

# కళ్యాణదుర్గంలో వైసీపీకి షాక్

అనంతపురం, అక్టోబరు 31,

ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత చాలామంది నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఇటీవల పార్టీకి రాజీనామాలు తగ్గాయి కానీ.. చాలా మండలాలతో పాటు మున్సిపాలిటీల్లో ఆ పార్టీ పట్టు కోల్పోయింది. అవిశ్వాస తీర్మానాల్లో వీగిపోయింది. రజక అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. మున్సిపల్ చైర్మన్ గా ఉన్న తలారి రాజ్ కుమార్ ను ప్రభుత్వం తప్పించింది. మున్సిపల్ చైర్మన్గా ఉన్న రాజ్కుమార్ గత 15 నెలలుగా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై సెప్టెంబర్ 22న ఏపీ ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దానిపై సరైన వివరణ ఇవ్వకపోవడంతో ఆ పదవి నుంచి రాజ్ కుమార్ ను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. కళ్యాణ దుర్గం మున్సిపల్ చైర్మన్ గా రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన తరువాత పరిస్థితి మారింది. 2024 నవంబర్ నుంచి 2025 ఏప్రిల్ వరకు కనీసం కౌన్సిలింగ్ మీటింగు జాడలేదు. దీంతో ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై పలుమార్లు మున్సిపల్ చైర్మన్ కు రాజకీయ హెచ్చరికలు కూడా వెళ్లాయి. ఆయన పెద్దగా పట్టించుకోలేదు. మరో నాలుగు నెలల్లో పదవీకాలం ముగియనుండడంతో తేలిగ్గా తీసుకున్నారు. కానీ ప్రభుత్వం దీనిపై గట్టి చర్యలకు దిగింది.తోపుడు బండి వ్యాపారిగా.. కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ గా ఉన్న తలారి రాజ్ కుమార్ ఒక సామాన్య వైసీపీ కార్యకర్త. తోపుడు బండి పై పండ్ల విక్రయించే సామాన్య వ్యాపారి. 2021 కి ముందు అలానే చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. కానీ వైసీపీ పై అభిమానంతో ఆ పార్టీ కార్యకర్తగా పనిచేసేవారు. ఈ క్రమంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఆయనకు లభించింది. కళ్యాణదుర్గం పదో వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆయనకు అనూహ్యంగా చైర్మన్ పదవి వరించింది. కానీ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత స్థానిక రాజకీయాల నేపథ్యంలో అనేక రకాల మార్పులు వచ్చాయి. ఈ తరుణంలోనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించలేదని ఆయనపై ప్రభుత్వం వేటు వేసింది.

# అన్న బాటలోనే షర్మిల...

విజయవాడ, అక్టోబరు 31,

ఏపీలో రాజకీయాలు చాలా విచిత్రంగా నడుస్తున్నాయి. ఒకవైపు అధికారంలో ఉన్న కూటమి ప్రతిదాన్నీ వీలైనంత ఎక్కువ ప్రచారం చేస్తూ అనుక్షణం ప్రజల నాలుకలపై ఉండడానికి ప్రయత్నిస్తుంటే మరువైపు ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఎక్కడో వెనకడుగు వేస్తున్నారు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. దానికి తగ్గట్టే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక సమయాల్లో ఏపీలో ఉండటం లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతుంటే ఇప్పుడాయన చెల్లెలు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా అదే బాటలో ఉంటున్నారు. రాజకీయాల్లో ఇది సరైన స్ట్రాటజీ కాదని నిపుణులు అంటున్నారు.2019 ఎన్నికలకు ముందు తాను “అమరావతిలోనే సొంత ఇల్లు కట్టుకున్నానని చంద్రబాబు ఆ సాహసం చేయడం లేదని” పదేపదే చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి 2024లో పార్టీ ఓడిపోయాక వీలైనంత ఎక్కువ సమయం బెంగుళూరులోనే ఉంటున్నారనే అభిప్రాయం సొంత పార్టీ నేతల నుంచే వ్యక్తం అవుతోంది. నేతలు ముఖ్యమైన విషయాలు ఆయనతో చర్చించాల్సిన అవసరం వచ్చినా లేక రాష్ట్రంలో ఏదైనా అవాంతరం వచ్చినా వెంటనే రియాక్ట్ అవ్వాల్సిన సమయాల్లో బెంగళూరులో ఉన్న జగన్మోహన్ రెడ్డి తాడేపల్లికి వచ్చే వరకు వాళ్లు వెయిట్ చేయాల్సి వస్తోంది. నిన్న మొన్నటి తుపాన్ సమయంలో కూడా అయన బెంగళూరులోనే ఉన్నారు. విజయవాడకు రావాల్సి ఉన్నా విమానాలు క్యాన్సిల్ కావడంతో ఆయన రాలేకపోయారు. దీన్ని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. దీనివల్ల జగన్మోహన్ రెడ్డి ప్రజలకు, పార్టీ నేతలకు అందుబాటులో ఉండటం లేదని అభిప్రాయం ఎక్కువగా ప్రచారం అవుతోంది.

రాజకీయంగా అన్నతో విభేధించి సొంత దారిలో వెళుతున్న షర్మిల నివాసం విషయంలో మాత్రం అన్న బాటలోనే వెళుతోందన్న అభిప్రాయం జనాల్లో ఉంది. నిజానికి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న ఆమెకు సొంత పార్టీ నుంచే చాలా విమర్శలు వస్తున్నాయి. పార్టీలో అసమ్మతిని సానుకూలం చేసుకోవాల్సిన అవసరం ఆమెకు ఉంది. తుపాను లాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారంలో ఉన్నా లేకపోయినా రాజకీయ పార్టీల అధినేతలు ప్రజలకు నేతలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు ఒక భరోసా ఉండడంతోపాటు సమన్వయంతో పని చేసే అవకాశం ఉంటుంది. కానీ షర్మిల వీలైనంత ఎక్కువగా హైదరాబాదులో ఉండడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. విజయవాడ సమీపంలో ఇల్లు కొన్నారన్న ప్రచారం జరిగినా ఆమె ఇంతవరకు అక్కడకు వెళ్ళింది లేదు. ఆమె కుటుంబ వ్యవహారాల రీత్యా ఎక్కువగా విదేశాల్లో ఉన్న పిల్లల దగ్గరకు వెళుతున్నారు. మరోవైపు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా తన కుమారుడిని ప్రాజెక్ట్ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు ఎత్తుకున్న షర్మిల తాను ఆంధ్రప్రదేశ్‌లో ఉండాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. కానీ ఎందుకో మరి ఆమె ఇక్కడ నివాసం ఉండడం లేదు. ఇది రాజకీయంగా చాలా రాంగ్ స్ట్రేటజీ అని విశ్లేషకులు చెప్తున్నారు. ఇలాంటి విషయాల్లో కూటమి చాలా వేగంగా దూసుకుపోతోంది. అది తుపాను అయినా వరదైనా ప్రచారంలో మాత్రం ఏ లోటూ రానీయదు. కొన్నిసార్లు ఈ ప్రచారం ఒక హద్దు దాటిందని, అతివృష్టి




చేస్తున్నారని ట్రోల్స్ వస్తున్నా అనుక్షణం ప్రజల దృష్టిలో ఉండడానికి కూటమి ప్రయత్నిస్తోంది. ఈ ప్రచారంతో పోటీ పడడం మాట ఎలా ఉన్నా ముందు సొంత పార్టీ నేతలకు అందుబాటులో ఉండడానికి జూ జగన్, షర్మిల లాంటి నేతలు స్థానికంగా ఎక్కువగా ఉండడానికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని అనువజ్ఞులు చెబుతున్నారు. కమ్యూనిస్టు నేతలు కూడా ఇప్పటికే వరద ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన పరిస్థితుల్లో దివంగత ముఖ్యమంత్రి పిల్లలు, రెండు వేరు వేరు పార్టీలకు అధినేతలు ఇలాంటి విషయాల్లో వెనుక పడడం రాంగ్ స్ట్రాటజీ అనే అభిప్రాయం చాలా మందిలో ఉన్న మాట వాస్తవం. మరి ఇప్పటికైనా జగన్, షర్మిల ఆ దిశగా ఆలోచిస్తారేమో చూడాలి.

===============

# కర్నూలు బస్సు ప్రమాదంలో మూడో వాహనం ప్రమేయం

కర్నూలు అక్టోబరు 31,

కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన స్లీపర్ బస్సు ప్రమాదంలో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. మొదట బస్సు వేగంగా వచ్చి బైక్ ని ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగిందని అనుకున్నారు. ఆ తర్వాత కింద పడిపోయిన బైక్ ని బస్సు ఢీకొని ఈడ్చుకుంటూ వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని నిర్ధారించుకున్నారు. ఇప్పుడు ఆ గ్యాప్ లో ఏం జరిగిందనే విషయాలు హైలైట్ అవుతున్నాయి. బైక్ కింద పడిన తర్వాత స్లీపర్ బస్సు ఆ బైక్ ని ఢీకొనే ముందు 14 వాహనాలు అదే రూట్ లో బైక్ ని దాటుకుని వెళ్లాయని పోలీసులు గుర్తించారు. ఈ 14 వాహనాల్లో ఓ బస్సు కూడా ఉంది. ఆ బస్సు బైక్ ని ఢీకొంది కానీ ప్రమాదం ఏమీ జరగలేదు. ఆ బస్సు ఢీకొనడం వల్ల బైక్ కాస్త పక్కకు జరిగింది. అది కూడా డివైడర్ నుంచి జరిగి రోడ్డు మధ్యలోకి వచ్చింది. ఆ తర్వాత స్లీపర్ బస్సు ఢీకొని దాన్ని ఈడ్చుకుని వెళ్లడం వల్ల ఘోరం జరిగిపోయింది. 19మంది సజీవ దహనం అయ్యారు. అదే జరగకపోయి ఉంటే..? కర్నూలు బస్సు ప్రమాదం జరిగిన తర్వాత అలా జరగకపోయి ఉంటే అనే కోణంలో చాలా ప్రశ్నలు, సమాధానాలు వినపడుతున్నాయి. అసలు ఆ బైక్ యాక్సిడెంట్ జరిగి డ్రైవర్ చనిపోకపోయి ఉంటే ఆ రోజు రాత్రి ఆ బైక్ అక్కడ పడి ఉండేది కాదు, అదే లేకపోతే స్లీపర్ బస్సు యధావిధిగా సాఫీగా వెళ్లిపోయేది. సో ప్రమాదం జరిగే ఛాన్సే లేదు. పోనీ బైక్ డివైడర్ ని ఢీకొని పడిపోయింది, డ్రైవర్



శివశంకర్ చనిపోయాడు. అతని స్నేహితుడు శశివశంకర్ శవాన్ని పక్కకు లాగేశాడు కానీ బైక్ ని పక్కకు తీయలేకపోయాడు. ఈలోగా వరుసగా వాహనాలు రావడంతో అతను భయపడి పారిపోయాడని తెలుస్తోంది. ఒకవేళ అతడు బైక్ ని కూడా పక్కకు లాగగలిగి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. అది కూడా తీసేద్దాం. స్లీపర్ బస్సు, బైక్ ని ఢీకొని లాక్కెళ్లే లోపల 14 వాహనాలు అటుగా వెళ్లాయి. అందులో ఏ ఒక్క వాహనం ఆగి చూసినా ఆ బైక్ ని ఎవరో ఒకరు పక్కకు తీసేవారు. అప్పుడు కూడా ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. ఇక చివరిగా ఆ బైక్ ని ఢీకొన్న మరో బస్సు ఈ ప్రమాదానికి అసలు కారణంగా తెలుస్తోంది. ఆ బస్సు ఢీకొనడం వల్లే బైక్ డివైడర్ పక్కనుంచి కాస్త జరిగి రోడ్డు మధ్యలోకి వచ్చింది. దీంతో స్లీపర్ బస్సు దాన్ని ఢీకొని ఘోర ప్రమాదానికి కారణం అయింది. 19మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. ఆ మూడో వాహనం.. స్లీపర్ బస్సు ఢీకొనడానికి ముందు ఆ బైక్ ని ఢీకొన్న వాహనం ఇప్పుడు హైలైట్ అవుతోంది. అది ఒక ఓమ్ని బస్సు. ఆ బస్సు నడిపిన డ్రైవర్ గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. బైక్ రోడ్డుకి అడ్డుగా పడి ఉంది, దాన్ని తన బస్సు తాకింది అని తెలిసిన వెంటనే కనీసం ఆ డ్రైవర్ పక్కన బస్సు ఆపి దాని వద్దకు వెళ్లి ఉండాలి, లేదా వెనక వచ్చే వాహనాలను అప్రమత్తం చేసి ఉండాలి. అవేవీ జరగకపోవడం వల్ల ఈ ఘోరం జరిగిపోయింది. అంటే ఇక్కడ 19మంది ప్రయాణికులు చనిపోవడానికి కారణాలు అనేకం. ఇక్కడ నిర్లక్ష్యం ఒక్కరిదే అని చెప్పడానికి లేదు. అందరి నిర్లక్ష్యం కలగలిసి ఆ ప్రమాదానికి కారణం అయింది. చిట్టచివరిగా స్లీపర్ బస్సు డ్రైవర్ మంటలు చూసి పారిపోయాడే కానీ, ప్రయాణికుల్ని హెచ్చరించలేదు. అదే జరిగి ఉంటే కనీసం మరణాల సంఖ్య బాగా తగ్గి ఉండేది. అదృష్టం బాగుంటే అందరూ ప్రాణాలతో బయటపడేవారు. కానీ బస్సు డ్రైవర్ ఆ పని చేయలేదు. మంటలు చెలరేగగానే బస్సుని ఆపేసి భయంతో పరుగులు తీశాడు. కనీసం ఏ ఒక్కర్నీ అలర్ట్ చేయలేదని తెలుస్తోంది. ఇలా అందరి నిర్లక్ష్యం ఆ బస్సుని మంటల్లోకి నెట్టేసింది. 19మంది ప్రయాణికులు సజీవ దహణం కావడానికి కారణం అయింది

# దశ, దిశను మార్చే గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్

న్యూఢిల్లీ, అక్టోబరు 31,

అండమాన్ నికోబార్ సముద్ర ప్రాంతాల్లో భారత్‌కు కీలక ద్వీపం. కొన్ని రోజులుగా ఈ ద్వీపం వార్తల్లో నిలుస్తోంది. కారణం.. గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు. దేశానికి వ్యూహాత్మక మని, అభివృద్ధికి కీలకంగా మారుతుంది అని కేంద్రం చెబుతోంది. ఇక విపక్షాలు మాత్రం దీనిని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయి. పర్యావరణ హాని అంటూ 70 మంది మేధావులు కేంద్రానికి లేఖ రాశారు. ఇక బీజేపీ మాత్రం దీనిని చైనా ప్రేరేపిత చర్యగా ఆరోపిస్తోంది.నీతి ఆయోగ్ రూపకల్పన చేసిన 81 వేల కోట్ల రూపాయల ఈ ప్రాజెక్టులో అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, టౌన్‌షిప్, గ్యాస్‌సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఇవి అన్నీ కలిపి గ్రేట్ నికోబార్‌ను వ్యూహాత్మక, ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం. మలక్కా జలసంధి నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ద్వీపం సముద్ర భద్రతలో కీలకం. అక్కడ నేవీఎయిర్‌ఫోర్స్ శాశ్వత స్థావరం ఏర్పడితే, భారత్ ఇండో?పసిఫిక్‌లో కీలకంగా మారుతుంది. చైనా ఆధిపత్యానికి చెక్ పడుతుంది. చైనా చేపడుతున్న ‘స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్’ వ్యూహాన్ని తిప్పికొట్టేందుకు ఇది వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. సింగపూర్ వంటి పోర్టులతో పోటీ ఇవ్వగల ఈ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు ద్వారా ప్రపంచ కంటైనర్ వాణిజ్యంలో భారత్ కొత్త హబ్‌గా ఎదగవచ్చు. స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు, పర్యాటకంగా దీవుల ఆదరణ పెరగడం వంటి లాభాలు కూడా ఉన్నాయని కేంద్రం చెబుతోంది. మొదటి దశ పనులు 2028 కల్లా పూర్తవుతాయని అంచనా.ఇదే ప్రాజెక్టుపై విపక్షం మొత్తం వ్యతిరేకత తెలుపుతోంది. గలతియా బే సమీప సముద్రతీరంలో తాబేళ్ల గుడ్ల ప్రాంతానికి నష్టం, లక్షల చెట్ల నరికివేత, సముద్ర జీవాల అంతరాయం వంటి అనేక పర్యావరణ సమస్యలు ప్రస్తావించబడుతున్నాయి. షోంపెన్, నికోబారీ జనసమూహాలు బయటి ప్రభావంతో నష్టపోతాయని, జీవరాశుల జీవనశైలికి భంగం కలుగుతుందని మేధావులు హెచ్చరిస్తున్నారు. కేంద్రం మాత్రం ఈ వాదనలను తరచూ రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేసింది. ఆ గిరిజనులను సమగ్ర అభివృద్ధి వైపు తీసుకురావడమే లక్ష్యమని, పర్యావరణ సమతుల్యతకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెబుతోంది.గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్‌పై భిన్న అభిప్రాయాల మధ్య అసలు కథ అంతర్జాతీయ భద్రతలో దాగి ఉంది. చైనా చుట్టుముట్టే సముద్ర మార్గాల నుంచి ఇండియా తానూ సర్కిల్ రూపొందించుకోవడం మొదటి ప్రయత్నం. నేవీ, ఇంటెలిజెన్స్ వలయాలు బలపడితే ఇండో?పసిఫిక్ సముద్ర రహదారులపై భారత్ అధిపత్యం సాధించగలదు. ఈ ప్రాజెక్టు ఒక వైపు పచ్చదనం, మరో వైపు జాతీయ భద్రత. కానీ ఒక సత్యం మాత్రం స్పష్టం. ఈ దీవి చిన్నదైనా, దాని మీద ఆధారపడే నిర్ణయాలు వచ్చే దశాబ్దాల్లో భారత భవిష్య దిశను మార్చగలవు

# అయ్యోనివా.. నువ్వు అవ్వోనివా... తెలంగాణకు నువ్వు పాలోడివా అంటూ ప్రశ్నించిన కవి రచయిత గూడ అంజన్న

## నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

అయ్యోనివా.. నువ్వు అవ్వోనివా... తెలంగాణకు నువ్వు పాలోడివా అంటూ ప్రశ్నించిన కవి రచయిత గూడ అంజన్న. ఆయన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ గేయ కవి, కథా రచయిత.లక్ష్మమ్మ, లక్ష్మయ్య దంపతులకు 1955లో ఆదిలాబాద్ జిల్లా, దండేపల్లి మండలం, లింగాపురం గ్రామంలో అంజయ్య జన్మించాడు. ఆయనకు ఐదుగురు సహోదరులున్నారు. ఆయన ప్రాథమిక విద్యను లింగాపురం గ్రామంలో చదివారు. ఇంటర్మీడియట్ వరకు లక్సెట్టిపేటలో చదివిన ఆయన. తర్వాత హైదరాబాద్ లో బీ ఫార్మసీ పూర్తి చేశారు. ఫార్మసిస్టుగా కూడా పనిచేశారు.నలభై ఏళ్లుగా కవిగా, రచయితగా ఎన్నో కథలు, పాటలు రాసిన అంజయ్య కలకాలం నిలిచిపోయే పాటలు రాశాడు. వీటన్నింటికి తోడు సినిమాల్లో పాటలు రాసిన తర్వాత తెలుగు నేల నలుమూలలా ఆబాలగోపాలం అందరి నోళ్లలో నానుతున్నాడు. వృత్తిరీత్యా హైదరాబాద్‌లో ఫార్మసిస్ట్‌గా పనిచేశాడు. ఆయన పక్షవాతం వ్యాధితో బాధపడుతున్నప్పుడు తెలంగాణ ప్రభుత్వం వైద్యం చేయడానికి ముందుకు వచ్చింది.ఆయన వ్రాసిన "ఊరు మనదిరా" పాట 16 భాషలలో అనువాదమయింది. ఆయన తెలంగాణ సాంస్కృతిక సంఘం నాయకునిగా పనిచేసాడు.పల్లెలో పుట్టి పెరిగారు కాబట్టే.. ఆ వాతావరణం.. అక్కడి పరిస్థితులే ఆయన పాటలకు ప్రాణమయ్యాయి. పేదల కన్నీళ్లే ఆయన కలంలో సిరా అయ్యాయి. వారి గోసను ప్రపంచానికి చాటి చెప్పాయి. అందుకే ప్రజా కవుల్లో గూడ అంజయ్యది ప్రత్యేక స్థానం. ఆయన ఎవరికి అందని సాహితీ శిఖరం.బడికి పోతున్న సమయంలో దారినపోతున్న ఒక రైతును పలకరించగా ఊరిడిసి పోవన్నా..ఉరిపెట్టుకోవన్నా... అన్న మాటలే తన తొలి పాటకు అన్న ప్రాసన చేశాయని..తను కళ్లారా చూసిన కష్టాలకు, వాటిని




అనుభవిస్తున్న వారి నోట వచ్చిన మాటల స్ఫూర్తిగా పాటలల్లడం తనకు బాల్యంలోనే అబ్బిన విద్య అని అసలేని వానల్ల ముసలెద్దు కుట్టుకొని.. అనే ఆయన తొలిపాట పుట్టుకకు నేపథ్యం అదేనని అంజయ్య ప్రతి సభలోనే చెప్పేవాడు.చిరుత ప్రాయమునాడే అన్నన్నివేశం బాధ కలిగిస్తే ముందుగా తానే ఏడుస్తారు. అందుకే ఆయన పాటలు ప్రజల గుండెలను అంతలా హత్తుకుంటాయి. కేవలం ప్రజా సమస్యలే కాదు.. తెలంగాణ పోరాటంలోనూ గూడ అంజయ్య కీలక పాత్ర పోషించారు. తొలి దశ ఉద్యమంలో అనేక ఆందోళనల్లో పాల్గొన్నారు. 1975లో ఎమర్జెన్సీ టైంలో తెలంగాణ నినాదంతో ముందుకెళ్లడంతో.. జైలు జీవితం కూడా గడపాల్సి వచ్చింది. అయినా ప్రజా ఉద్యమ బాటను వీడలేదు. మలిదశ ఉద్యమంలోనూ తనవంతు పాత్ర పోషించారు అంజయ్య. పాటలతో ఉద్యమానికి ప్రాణం పోశారు. రసమయి బాలకిషన్ తో కలిసి ధూం?ధాం.. ప్రారంభించి ఉద్యమానికి కొత్త శక్తినిచ్చారు. అయ్యోనివా.. అవ్వోనివా అంటూ వలస పాలకులను ప్రశ్నిస్తూ.. ఉస్మానియా క్యాంపస్ లో ఉదయించిన కిరణమా అంటూ యువతలో పోరాట స్ఫూర్తిని నింపారు. దళితులపై కొనసాగుతున్న వివక్షపైనా పోరాటం చేశారు అంజయ్య. చిన్న వయస్సులోనే జనం కష్టాలకు అక్షర రూపమిచ్చారు. అంటే అప్పటికే ఆయన సమాజాన్ని ఎంత లోతుగా అర్థం చేసుకున్నారో దీన్ని తెలుసుకోవచ్చు. ఆ రోజుల్లో ఊళ్లో వడ్డీ వ్యాపారుల అకృత్యాలకు బలైన ఓ పెద్దాయన చెప్పిన మాటలను? పాటగా మార్చి రచనారంగంలో తొలి అడుగేశారు అంజయ్య. ఏదో పాట రాయాలని రాసే వ్యక్తి కాదు గూడ అంజయ్య. పరిస్థితిని, సంఘటనను ముందుగా తాను ఫీల్ అయ్యి రాసే వ్యక్తి. జనం బాధను తన బాధగా భావించే సాహితీవేత్త అంజయ్య. ఆయన పాట సజీవమైనది. వారిపైన జరుగుతున్న దాడులను ప్రశ్నించారు. అంజయ్య పాటలు మనసును హత్తుకోవడమే కాదు.. ఆలోచన రేకెత్తిస్తాయి. అందుకే.. జీవిత సత్యాలు తెలియకుంటే పాటలు రాయలేమంటారు అంజయ్య. అదీలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో విప్లవోద్యమ నిర్మాణం జరుగుతున్న సమయంలో ఈ పెత్తందార్ల పాలనలో పీడిత జనానికి విముక్తి లేదని, జన ఐక్యతతో ప్రజోద్యమాల ద్వారా శ్రామిక రాజ్యం స్థాపించడమే ఏకైక మార్గమని నమ్మి ఉద్యమ బాటలో పయనించాడు. ఉన్నత చదువులకోసం హైదరాబాద్ హాస్టల్‌కు మకాం మార్చిన అంజన్నకు ప్రపంచ ఉద్యమాల పరిచయం ఏర్పడింది. తనలాగే జనం కోసం పాకులాడే వారు హైదరాబాద్‌లో చాలామంది ఉన్నారని తెలుసుకున్న అంజయ్య వారందరిని కలుపుకున్నాడు. అరుణోదయ సాంస్కృతిక సంస్థను స్థాపించి జనంనోట విన్న పదాలనే పాటలుగా రాసి బాణీలు కట్టి తెలుగురాష్ట్రం మొత్తం తిరుగుతూ ప్రజల నుండి నేర్చుకుంటూ, ప్రజల ఆలోచనల్లో మార్పుకోసం తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాడు. మహాకవి శ్రీశ్రీతో అనేక సభల్లో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి, అరుణోదయ కళాసంస్థల ద్వారా తన గళాన్ని ప్రపంచానికి వినిపించారు. తెలంగాణ సాంస్కృతిక సంఘ నాయకుడిగా కూడా పనిచేశారు. పలు సినిమాల్లోనూ నటించారు. అవార్డుల కోసం ఏనాడు పాట రాయలేదంటారాయన. కేవలం పేదోడికోసమే తన పాటను అంకితం చేశానని ధైర్యంగా చెబుతారు. వచ్చిన అవార్డులతోనే సంతృప్తి చెందారు. జనంలోంచి వచ్చిన జానపదమే తన ప్రాణపాదమని నమ్మి? చివరివరకు అదే మాటపై ఉన్నారు. 1988 రజనీ తెలుగు సాహితీ సమితి అవార్డు, 1986లో సాహిత్య రత్న బంధు, 2000 లో గండె పెండేరా బిరుదుతో సత్కారం, 2004లో నవ్య సాహిత్య పరిషత్ నుంచి డాక్టర్ మలయశ్రీ సాహితీ అవార్డు అంజయ్యను వరించాయి. 2015లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాహితీ పురస్కారంతో సత్కరించింది. 2015లో సుద్దాల హన్మంతు-జానకమ్మ స్మారక పురస్కారాన్ని అందుకున్నారు.కొంతకాలంగా కామెర్లు, మూత్రపిండాల వ్యాధితో బాధపడిన ఆయన జూన్ 21, 2016 రంగారెడ్డి జిల్లా రాగన్నగూడలోని స్వగృహంలో ప్రాణాలు విడిచాడు.

## సంగారెడ్డిలో ఉత్సాహంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్31:సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రభుత్వ అతిథి గృహం వరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఏక్తా దివస్2025ను పురస్కరించుకొని నిర్వహించిన రన్ను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి ఎస్పీ పరితోష్ పంకజ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉక్కు మనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాటపటి మను కొనియాడారు. భారతదేశ చరిత్రలోనే సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేక వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. ప్రతి ఒక్కరు జాతి సమైక్యతకు పునరాంకితమై మాతృదేశానికి సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్పి రఘునందన్ రావు డిఎస్పి సత్తయ్య గౌడ్ ఇన్స్పెక్టర్ రమేష్ ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆర్ ఐ లు రామారావు రాజశేఖర్ డానియల్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు తదితరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి నివాళులర్పించిన హైడ్రా కమిషనర్



హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి):

స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ సమగ్రతకు మార్గదర్శకుడైన దార్శనిక నాయకుడు, భారతరత్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలు హైడ్రా కార్యాలయంలో ఘనంగా జరిగాయి..కమిషనర్ ఏవి రంగనాథ్ ఆ మహనీయుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్" దూరదృష్టి, నిబద్ధత, దేశభక్తి నేటి తరాలకు ఎంతో స్ఫూర్తి అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులంతా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ మంత్రికి ఘోర అవమానం



హైదరాబాద్, అక్టోబర్ 31(భారత శక్తి):బీసీ జేఏసీ సంఘాల దీక్షకు అనుమతి లేదంటూ టెంట్ ఎత్తుకెళ్లిన పోలీసులు.. మండుటెండలోనే కూర్చున్న మంత్రి వాకిటి శ్రీహరి, విప్ బీర్ల ఐలయ్య. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ క్యాంపస్ ముందు బీసీ జేఏసీ తలపెట్టిన ధర్మ దీక్షలో పాల్గొన్న బీసీ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పలుమార్లు ఫోన్ చేసినా దీక్షకు అనుమతి ఇవ్వని స్థానిక ఏసీపీ,పోలీస్ అధికారులు. ధర్మ దీక్షకు అనుమతి లేదంటూ టెంట్ సామాగ్రిని తమ వాహనాల్లో తీసుకెళ్లిన పోలీసులు.వారి వైఖరికి తీవ్ర అవమానానికి గురై, ఎండలోనే దీక్షలో కూర్చున్న మంత్రి వాకిటి శ్రీహరి, విప్ బీర్ల ఐలయ్య, బీసీ జేఏసీ సంఘాల నాయకులు..

# హరీష్ ఇంట్లో కవిత...

హైదరాబాద్, అక్టోబరు 31,

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు. సత్యనారాయణ రావు అంత్యక్రియలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. తీవ్రమైన దుఃఖంలో ఉన్న హరీష్ రావును ఓదార్చారు. హరీష్ రావు తల్లి మాతృమూర్తి స్వయంగా కేసీఆర్ కు సోదరి కావడంతో ఆమెను కూడా ఓదార్చారు. కేటీఆర్ నుంచి మొదలు పెడితే గులాబీ పార్టీకి సంబంధించిన కీలక నాయకులు మొత్తం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అంత్యక్రియలు దగ్గరుండి నిర్వహించారు.తన్నీరు హరీష్ రావు తండ్రి మరణించినప్పటికీ జాగృతి అధినేత్రి కవిత రాలేదు. పైగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టి సంతాపం తెలిపారు. ఈ క్రమంలో కవిత వ్యవహరించిన తీరు పట్ల విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు గానీ కవిత తన్నీరు హరీష్ రావును గురువారం పరామర్శించారు. గురువారం కోకాపేటలోని హరీష్ రావు నివాసానికి వెళ్లి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కవిత వెంట ఆమె భర్త అనిల్ రావు కూడా ఉన్నారు.. ఇటీవల కాలంలో కల్వకుంట్ల కవిత హరీష్ రావును, సంతోష్ రావును లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తున్నారు. కాళేశ్వరం అక్రమాల వ్యవహారాలలో హరీష్ రావుకు పాత్ర ఉందని కవిత ఆరోపించారు. సంతోష్ రావు టానిక్ వ్యవహారాన్ని కూడా కల్వకుంట్ల కవిత బయటపెట్టారు. ప్రస్తుతం జనం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కవిత అనేక సంచలన విషయాలను వెల్లడిస్తున్నారు.కవిత ఉ



న్నట్టుండి గురువారం హరీష్ రావును పరామర్శించారు.. వాస్తవానికి ఈ పరిణామాన్ని జాగృతి నేతలు కూడా ఊహించలేదు. కవిత అక్కడికి వెళ్తున్నట్టు కొంతమందికి మాత్రమే సమాచారం ఉంది. ఆ వ్యక్తులు ఆ సమాచారాన్ని బయటికి లీక్ కాకుండా చూసుకున్నారు. హరీష్ రావును కవిత పరామర్శించిన నేపథ్యంలో ఆ ఫోటోలు బయటకు రాకుండా చూసుకున్నారని తెలుస్తోంది. కవిత అంతరంగికులు ఈ ఫోటోలు తీయడంతో సోషల్ మీడియాలోకి వచ్చాయి. దీంతో పాత పగలు మొత్తం పక్కనపెట్టి కవిత హరీష్ రావు వద్దకు వెళ్తే.. హరీష్ రావు మాత్రం తన కోపాన్ని అలాగే ఉంచుకున్నట్టు తెలుస్తోంది.కవిత పరామర్శించిన సందర్భంలో హరీష్ రావు పెద్దగా పట్టించుకోలేదని.. కవిత నమస్కారం చేస్తే ఆయన ప్రతి నమస్కారం చేశారని తెలుస్తోంది. కవిత పెద్దగా మాట్లాడుకుండానే సత్యనారాయణ రావు చిత్రపటం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ముగ్గురికి ప్రతిష్టాత్మకం..

# గెలుపు ఎవరిదో...



హైదరాబాద్, అక్టోబరు 31

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీకి చాలా కీలకంగా మారింది. ఈ మూడు పార్టీలకు చెందిన ముగ్గురు నేతలకు ఇక్కడ గెలవడం చాలా అవసరం. ఇక్కడ ఓడితే ఆ నేతల ఇమేజ్ డ్యామేజ్ కావడం కాయం. అందుకే మూడు పార్టీల నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంపై ఇప్పటికే అసంతృప్తి స్వరాలు పెరుగుతున్నాయి. మరోవైపు అధిష్టానం వద్ద కూడా ఇమేజ్ డ్యామేజ్ అవుతోంది. ఇలాంటి తరుణంలో ఈ ఉపఎన్నిక గెలవకపోతే నాయకత్వ స్థిరత్వంపై సందేహాలు తీవ్రమవుతాయి. ఈ నేపథ్యంలో ఎంఐఎం మద్దతు తీసుకోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీ మధ్య మ్యాట్రిక్స్ ఎలా కుదుటపడుతుందన్నది ప్రధాన ప్రశ్న.2018, 2023లో బీఆర్ఎస్ జూబ్లీహిల్స్‌లో ఘన విజయం సాధించింది. మాగంటి గోపీనాత్ గెలిచారు. ఆయన మరణంతో ఉప ఎన్నిక వచ్చింది. సిట్టింగ్ స్థానం నిలుపుకోవడానికి బీఆర్ఎస్ గోపీనాథ్ భార్యకు టికెట్ ఇచ్చింది. ఇక గోపీనాథ్‌ది ఆంధ్రా నేపథ్యం. జూబ్లీహిల్స్‌లో ఆంధ్రులు ఎక్కువే. అయితే ఈసారి బీజేపీ కూడా ఆంధ్రా ఓటర్లకు గాలం వేస్తోంది. టీడీపీ రహస్యంగా మద్దతు ఇస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ నాయకత్వానికి ఈ గెలుపు ఒక పరీక్ష. ఇక్కడ గెలిస్తే.. మరింత దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంటుంది. కేడర్‌లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ప్రజా సమస్యలపై దూకుడు పెంచే అవకాశం ఉంటుంది.రాంచందర్‌రావు అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవీ. రాష్ట్ర పార్టీ, కేంద్ర బాధ్యతలు సమన్వయంగా నిర్వహించేవి కావడంతో బీజేపీ గెలుపు ద్వారా పార్టీ క్రెడిబిలిటీని బలోపేతం చేయాలని లక్ష్యం. ఇదే సమయంలో జూబ్లీహిల్స్ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉంది. అందుకే ఆ పార్టీకి గెలుపు తప్పనిసరి.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 1.37 లక్షలమంది ముస్లిం ఓటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో ఎంఐఎం తరఫున నవీన్ యాదవ్ పోటీ చేశారు. ఈసాకి కాంగ్రెస్ తరఫున బరిలో దిగాడు. మరోవైపు ఎంఐఎం ఈసారి కాంగ్రెస్‌కు లోపాయకారి మద్దతు ఇస్తోంది. అయితే గత ఎన్నికల్లో ఎంఐఎంకే 30 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. 2018, 2023 ఎన్నికల్లో ముస్లింలు మాగంటి గోపీనాథ్‌కు అంగా నిలిచారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఈసారి కూడా విజయంపై ధీమాగా ఉంది. అయితే దీనికి చెక్ పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మైనారిటీ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారు. ఇది కాంగ్రెస్‌కు ప్లస్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది.కాంగ్రెస్ పార్టీ.. ముస్లింల మద్దతు, అధికారంలో ఉండడం బలంగా భావిస్తోంది. అభివృద్ధిని కూడా ప్రచారం చేస్తోంది. ఇక బీఆర్ఎస్ గోపీనాథ్ చేసిన అభివృద్ధిపైనే నమ్మకంతో ఉన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి గెలిపిస్తుందని ధీమాగా ఉన్నారు. ఇక బీజేపీ కూడా కేంద్రం నిధులతో చేసిన అభివృద్ధి, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో మరింత అభివృద్ధి చేస్తామని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. దీంతో రేసులో గెలుపు ఎవరిదో అని మూడు పార్టీల నేతలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

## బొంతపల్లిలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

గుమ్మడిదల, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 31:

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో భారత దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు ఆధ్వర్యం వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె దేశ అభివృద్ధికి చేసిన కృషిని, ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలనుగుర్తుచేసుకున్నారు.నర్సింగ్ రావు మాట్లాడుతూ, ఇందిరా గాంధీ దేశ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకురాలని,ఆమె చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, కావాలి శంకర్ యాదవ్, లక్ష్మినారాయణ, జంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు హాజరై ఇందిరా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.





## ఘనంగా హెచ్ ఎం కందుల శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 31: ఉపాధ్యాయ వృత్తిలో 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని శుక్రవారం పదవి విరమణ పొందిన కూసుమంచి మండలం యుపిఎస్ పెరిక సింగారం పాఠశాల హెచ్‌ఎం కందుల శ్రీనివాసరావుకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. తోటి ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పాఠశాల ఆవరణంలో హెచ్‌ఎం కందుల శ్రీనివాసరావును పూలమాలలు శాలువాళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూసుమంచి ఎంఈఓ మరియు ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ..... ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘకాలం పనిచేసి ఎంతోమంది విద్యార్థుల మనసులో చిరస్థానం సంపాదించుకున్నారన్నారు. 1996లో ఉద్యోగ జీవితం ప్రారంభించి నేలకొండపల్లి మండలం అనాసాగరంలో మొదటి నియామకం పొంది ఆ తరువాత యుపిఎస్ గువ్వల గూడెం, పిఎస్ రాజేశ్వరపురం సుదీర్ఘకాలం పనిచేసే పదోన్నతి పై యుపిఎస్ పెరిక సింగారం నందు హెచ్‌ఎం గా బాధ్యతలు చేపట్టారన్నారు. పనిచేసిన ప్రతిచోట కృషి, పట్టుదల, అంకితభావంతో విధులు నిర్వహించి గ్రామస్తుల మరియు ఉన్నతాధికారుల మనల్ని పొందారన్నారు. పాఠశాలలో ఉత్తమ విద్యార్థులను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో వారి సతీమణి బేబీ ప్రసూన, కుమారులు దినేష్, గణేష్ వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

### -1000 మందికి పైగా పౌరులతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం
### -కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ




సూర్యాపేట, భారతశక్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 31:

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు 1000 మందికి పైగా పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్ ఐఏఎస్, ఇలా ఎస్పీ నరసింహ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు దేశ ఐక్యమత్యం,పౌరుల ఐక్యమత్యము, దేశ భద్రత దేశ సమగ్రత దృఢమైన యువత తెలిపే పాటలు నినాదాలతో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ ఐఏఎస్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా ప్రసిద్ధి చెందిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నందు ఇంత పెద్ద ఎత్తున యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ నర్సింహా మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈరోజు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని వెయ్యి మంది పౌరులతో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుండి సద్దల చెరువు వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంత పెద్దనాన్న ఎత్తున యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. స్వతంత్ర అనంతరం భారతదేశంలో విడివిడిగా ఉన్న సుమారు 560 సంస్థానాలను ఏకీకృతం చేసి ఒక దృఢమైన దేశంగా నిర్మించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి మరువలేనిదని ఆయన సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం 31 అక్టోబర్ ను జాతీయ సమైక్యత దినోత్సవం గా నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యువత పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని దృఢమైన ఐకమత్యం గల భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం నందు డిసిఆర్బి డిఎస్పి రవి,ఆర్టీఏ అధికారి జయప్రకాష్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కృష్ణా రెడ్డి, తాసిల్దార్ కృష్ణ, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జైల్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎక్సైజ్ సర్కిల్ అధికారి మల్లయ్య, ఫైర్ స్టేషన్ ఎస్సై జానయ్య, పట్టణ ఎస్సై లు, సాయిరాం,మహేందర్ నాథ్, శివతేజ,ఆర్ఎస్ఐ లు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం,పోలీసు సిబ్బంది, విద్యార్థులు,యువత అన్నారు.

# గీతంలో ఉత్సహభరితంగా హాలోవీన్ వేడుక

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి అక్టోబర్ 31 :

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు మరో వినూత్న కార్యక్రమానికి వేదికైంది. గీతం క్యాంపస్ లైఫ్ లోని విద్యార్థి విభాగాలు- వాస్ట్రోనోవా, అనిమే మాంగా, జీ-స్టూడియో, అర్కా (ఏఆర్ సీఏ)లు సంయుక్తంగా శుక్రవారం ప్రాంగణంలో కళ, ఫ్యాషన్, సంగీతం, మిస్టరీలను మిళితం చేసిన ఒక ప్రత్యేకమైన హాలోవీన్ వేడుక 'షాడోస్ అండ్ సిల్హౌట్స్'ను ఉత్సాహభరింతంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయాన్ని ఊహ, వినోదాల మేలు కలయికగా నిలిచింది. విద్యార్థులు తమ సృజనాత్మకతను ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా ప్రదర్శించారు. థ్రిల్లింగ్ మర్డర్ మిస్టరీ, మనస్సును కదిలించే ఎస్కేప్ రూమ్ సవాళ్లు, ప్రతి ఒక్కరినీ ఉర్రూతలూగించే ఉల్లాసమైన డీజే కార్యక్రమం, ప్రాంగణాన్ని మినీ కామిక్-కాన్ గా మార్చిన అద్భుతమైన కాస్ ప్లే కవాతుల మేళవింపుగా దీనిని రూపొందించారు. పండుగ స్ఫూర్తికి అదనంగా ఒరిగామి కార్యశాల, కళ్ళు మిరిమిట్లుగొలిపేలా సాగిన ర్యాంప్-వాక్, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ స్నేహితులతో జట్టు కట్టడం, కొత్త అనుభవాలను అన్వేషించడం, చిరస్మరణీయ క్షణాలను మధుర జ్ఞాపకాలుగా మలచుకోవడంతో ప్రాంగణంలోని ప్రతి మూల సందడిగా మారింది. గీతం విద్యార్థి జీవితంలోని నిజమైన స్ఫూర్తితో పాటు సమ్మిళిత, సృజనాత్మక వ్యక్తీకరణతో నిండిన ఉత్సాహం, స్నేహాలను ప్రతిబింబించాయి. ఈ యేడాది అత్యంత ఉత్తేజకరమైన, చిరస్మరణీయమైన వేడుకలలో ఒకటిగా ఇది నిలిచిపోయిందని అందులో పాల్గొన్న విద్యార్థులు పలువురు అభిప్రాయపడ్డారు. గీతం కళాత్మక ప్రతిభను, యువతలో ఆనందాన్ని ఎలా పెంచుతుందో అందంగా చూపింది. మొత్తంగా ఈ వేడుక ప్రాంగణమంతటా ఉత్సాహభరితమైన ప్రకంపనలతో నిండిపోయేలా చేసింది.



## దళితులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్: డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 31 :



దళితులను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని మాల మహానాడు అండ్ రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. సంగారెడ్డిలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే రాజకీయ కుట్ర చేసిందని అన్నారు. మాలలు అంటేనే కాంగ్రెస్ అంటేనే మాలలు అనుకునే మమ్మల్ని ఎస్సి వర్గీకరణ పేరుతో గొంతు కోసింది రేవంత్ రెడ్డి సర్కార్ అన్నారు. 2011 గాలి లెక్కలు పట్టుకొని అంత సడన్గా ఎస్సీ వర్గీకరణ చేయవలసిన అవసరం ఏం వచ్చిందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఏ పార్టీకి ఓటేయొద్దని బిజెపికి మాత్రమే ఓటేయాలని బహిరంగంగా చెప్పిన ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి ఎందుకంత ఆత్రుత కనిపరిచారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోల్ మల్లేష్ బీరం సతీష్ కుమార్ బైండ్ల అశోక్ కుమార్ అంతయ్య ప్రభాకరరావు లక్ష్మణ్ బాలశౌరి చిన్నప్ప కుమార్ దుర్గాప్రసాద్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు (ప్రెస్ క్లబ్) నిర్మించాలి: రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



సూర్యాపేట : భారతశక్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా,నియోజకవర్గ కేంద్రాల్లో యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు,ప్రెస్ క్లబ్ లు నిర్మించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రైవేటు భవనంలో ఏర్పాటుచేసిన యూనియన్ సమావేశంలో యాదగిరి మాట్లాడారు. రాష్ట్రంలో చాలాచోట్ల జర్నలిస్టులు పక్కా భవనాలు లేక,నిలువ నీడ లేక అద్దె భవనాల్లో పాడుబడిన ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రెస్ క్లబ్ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారని ఇది ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే అన్ని యూనియన్లు ఒక్కతాటి మీద నడవాలని అప్పుడే జర్నలిస్టుల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటాయని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు కోసం త్వరలోనే అధికారులను అధికార పార్టీ నాయకులను కలిసి వినతి పత్రం ఇస్తామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్ రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ రాష్ట్ర సలహాదారులు మానుకొండ రాముసూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మ గాని సైదులు గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశ గాని వెంకట్ గౌడ్ సూర్యాపేట నియోజకవర్గం సలహాదారులు బచ్చలకూరి వెంకన్న సూర్యాపేట నియోజకవర్గం నాయకులు యాతాకుల మధుసూదన్ కుంచం రాంబాబు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావును పరామర్శించిన గుమ్మడిదల నాయకులు

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 31:

రాష్ట్ర మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణించారు. ఈ మేరకు నాయకులతో కలిసి కోకాపేటలోని హరీష్ రావు నివాసానికి వెళ్లి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావును ఆత్మీయంగా పలకరించి ఓదార్చారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి హుస్సేన్ పాల్గొన్నారు.



## సమగ్ర దేశాభివృద్ధికి మార్గదర్శి ఇందిరాగాంధీ: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 31:



సమగ్ర దేశాభివృద్ధికి మార్గదర్శకు ర్యాలీగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నిలుస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఇందిరాగాంధీ తూటాలకు బలైన రోజు అని అన్నారు. రైతులకు పేదలకు బ్యాంకు సేవలను చేరువచేసింది ఇందిరమ్మ రాజ్యంలో నేనని స్పష్టం చేశారు. బ్యాంకులను జాతీయ చేయడం ద్వారానే గ్రామీణ స్థాయిలో సేవలు సాధ్యమవుతాయని నమ్మారన్నారు. దేశంలోని నిరుపేదలకు నిలువ నీడను కల్పించిన గొప్ప కల్పవల్లి ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ తీసుకున్న కఠినమైన నిర్ణయాలు ఎంతో ధైర్యవంతమైన వని అన్నారు. ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ లా కుటుంబ చరిత్ర ఎంతో గొప్పదని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ రాజ్యం సుభిక్షంగా కొనసాగుతుందని ప్రశంసించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి




కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 31: భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి జన్మభూమి రోడ్డులో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఐక్యతా ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు మురళీధర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ, భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో అనేక సంస్థానాలు భారతదేశంలో కలవకుండా ఉన్న సమయంలో నాటి హోం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం చేశాడని, తెలంగాణ రాష్ట్రం కూడా నిజాం కబంధహస్తాల్లో ఉంటే, నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారూ అని, ఆ మహనీయుని 150 వ జయంతిని పురస్కరించుకొని ఐక్యతా యాత్ర నిర్వహించడం ఆనందదాయకం అని అన్నారు. నేటి పౌరులకు ప్రతి ఒక్కరికి ఆ మహనీయుని గొప్పతనం తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు.

# దేశ సమైక్యతకు నాంది పలికిన నిర్మల్ పోలీస్ "ఏక్తా రన్"

### జెండా ఊపి 2k రన్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 31 (భారత శక్తి): సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుపుకునే "ఏక్తా దివస్" (నేషనల్ యూనిటీ డే) సందర్భంగా, నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2k రన్ ఘనంగా నిర్వహించబడింది.

ఇందులో భాగంగా 2k రన్ ను,జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు.నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన 2k రన్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగింది.

2k రన్ అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సమైక్యత, ఐక్యత, సోదరభావం పట్ల ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలని, సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి సేవలు, త్యాగాలు మన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన కృషి వల్లనే భారతదేశం ఒక ఏకైక దేశంగా ఆవిర్భవించిందని, ఆయన చూపిన మార్గంలో నడుస్తేనే నిజమైన జాతీయ ఐక్యత సాధ్యమవుతుందని చెప్పారు.

ఏక్తా దివస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, పరస్పర గౌరవభావం పెంపొందించడం నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఎస్పీ, ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐ లు,ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు,కానిస్టేబుళ్లు, మహిళా సిబ్బంది,అలాగే పెద్ద ఎత్తున స్థానిక యువత, విద్యార్థులు, క్రీడాభిమానులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం విజయవంతం.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ.

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 31 (భారత శక్తి): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన ''రన్ ఫర్ యూనిటీ'' శుక్రవారంకార్యక్రమంలో విద్యార్థులు,యువత పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని ఎస్పీ పేర్కొన్నారు.యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి, జాతి ఐక్యతకు పునరంకితమై, మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, బెటాలియన్ కమాండెంట్ సురేష్,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,అసిస్టెంట్ కమాండెంట్ లు రాందాస్ , ఎస్. సురేష్ ఇన్స్పెక్టర్ లు కృష్ణ, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు,కిరణ్ కుమార్, శ్రీకాంత్, శ్రావణ్ యాదవ్, సాయి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది, విద్యార్థులు, యువత క్రీడాకారులు పాల్గొన్నారు.

# టాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా సరిపల్లి కార్తీక్

వేములవాడ,అక్టోబర్ 31 (భారత శక్తి) : వేములవాడ ట్రాక్టర్ యూనియన్ నూతన అధ్యక్షునిగా సరిపల్లి కార్తీక్ గెలుపొందారు. పట్టణంలో ట్రాక్టర్ల సంఘం అధ్యక్షుని ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు,ఈ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 218, పోలైన ఓట్లు 203 కాగా 66 ఓట్లు ప్రత్యర్థి



అనుముల బాలయ్యకి రాగా సరిపెల్లి కార్తీక్ కి 137 ఓట్లు సాధించి 71 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందాడు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కార్తీక్ మాట్లాడుతూ వేములవాడ పట్టణ ట్రాక్టర్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలుపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు.రాబోయే రోజుల్లో ట్రాక్టర్ యూనియన్ ని మరింత బలోపేతం చేసి,యూనియన్,డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ట్రాక్టర్ యూనియన్ సభ్యులు నూతన అధ్యక్షుడు కార్తీక్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి: డిఆర్వో విశ్వేశ్వర నాయుడు ఘనంగా "ఏక్తా దివస్" సర్ధార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి వేడుకలు

వైయస్సార్ కడప జిల్లా, అక్టోబర్ 31(భారత శక్తి) : భిన్నత్వంలో ఏకత్వం, సమైక్యత, సౌభ్రాతృత్వాలకు ప్రతీకగా వెలుగొందుతున్న మన భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిస్తూ అదే "ఏక్తా దివస్" ముఖ్య ఉద్దేశ్యమని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు.

సర్ధార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో రాష్ట్రీయ "ఏక్తా దివస్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కలెక్టరేట్ అధికారులతో కలిసి సర్ధార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.




ఈ సందర్భంగా డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ భారతదేశపు "ఉక్కు మనిషి"గా ప్రపంచ దేశాలకు స్ఫూర్తిని ఇచ్చిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి రోజును భారత ప్రభుత్వం ''ఏక్తా దివస్'' గా పరిగణించి ఆయనను స్మరించుకోవడం అభినందనీయం అన్నారు. 1875, అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జవేరిభాయ్, లాడ్ భాయి దంపతులకు జన్మించిన సర్దార్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేశారన్నారు. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడైన సర్దార్ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో కొనసాగిన స్వాతంత్ర్యోద్యమంలోపాలుపంచుకున్నారన్నారు.బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం సర్దార్ అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారన్నారు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించడంతో పాటు భారత రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర వహించారని, అందులో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా కూడా వ్యవహరించారన్నారు. స్వాతంత్ర్యానంతరం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, ఉప ప్రధానమంత్రి గానూ బాధ్యతలను నిర్వహించారని.. ఆయన సేవలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తినిచ్చాయన్నారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేలా గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలోని సాధు బెట్ అనే చిన్న దీవిలో 2018 అక్టోబరు 31న ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఆయన విగ్రహాన్ని భారత ప్రభుత్వం ఆవిష్కరించిందన్నారు. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' (ఏకత్వ చిహ్నము) అని నామకరణం చేశారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యావత్ ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అన్నారు.కార్యక్రమంలో ముందుగా"దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతానని, అంతేగాక ఈ సందేశాన్ని తోటివారందరిలో విస్తరింపచేయడానికి గట్టిగా కృషిచేస్తానని" సభకు హాజరైన వారందరి చేత డిఆర్ఓ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి స్టెప్ సీఈవో విజయ్ కుమార్ మెప్మా పిడి కిరణ్ కుమార్, కలెక్టరేట్ లోని సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ పై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ర్యాలీని విజయవంతం చేయాలి: మంద కృష్ణ మాదిగ

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 31 :

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీహార్ గవాయ్ దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని రెడ్లస్ హోటల్ లో జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిజె గవాయిపై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ నగరంలో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దళిత ప్రజలు అలాగే న్యాయవ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడం కోసం కులాలు, మతాల పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశ రాజధానిలో అత్యున్నత న్యాయ వ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి మీద జరిగిన దాడికి ఇంతవరకు కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నో కేసులలో సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు న్యాయ వ్యవస్థకు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కనిపించడం లేదా అన్నారు. అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ ఎందుకు మౌనంగా ఉందని, కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు కోర్టు ధిక్కారణ కింద శిక్షలు ఎందుకు అమలు కావడం లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. నవంబర్ ఒకటవ తేదీన జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి సెక్రటేరియట్ పక్కన వరకు గల పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనతో పాటు ర్యాలీ జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలని ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువల నిర్మాణానికి భూసేకరణ : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, భారత శక్తి, అక్టోబర్ 31: శుక్రవారం



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలు నిర్మాణానికి భూసేకరణ, ఎంజాయ్‌మెంట్ సర్వేపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కెనాల్స్ నిర్మాణానికి మొత్తం ఎంత మంది రైతుల భూములు ప్రభావితం అవుతున్నాయి, ఎన్ని ఎకరాల భూమి అవసరం అవుతుంది అనే అంశాలపై ఖచ్చితమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత వారం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన సూచనల మేరకు, ఈ వారం నాటికి ఎంజాయ్‌మెంట్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు.సర్వే వివరాల్లో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూమి వివరాలు, పంటల సాగుపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు న్యాయపరమైన పరిహారం అందించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎవరికి అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులతో చర్చలు జరిపి, భూసేకరణకు సంబంధించిన సమాచారం స్పష్టంగా వివరించాలని, నియమాలు మరియు పరిహార విధానాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. భూసేకరణ కారణంగా రెవెన్యూ రికార్డుల్లో వచ్చే మార్పులను ప్రతీ మండల స్థాయిలో సమన్వయంతో నమోదు చేయాలని కూడా సూచించారు.కెనాల్ నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగేందుకు, సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏటిసి రమేష్, ఇరిగేషన్ ఇంజనీర్లు, మహదేవపూర్, కాటారం, మల్హర్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో "రన్ ఫర్ యూనిటీ" : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా కిరణ్ ఖరే

భూపాలపల్లి, భారత శక్తి, అక్టోబర్ 31: శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఐక్యతకు ప్రతీకగా నిలవడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమానికి ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి కలెక్టర్ రాహుల్ శర్మ అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.స్థానిక అంబేద్కర్ స్టేడియం నుండి జయశంకర్ విగ్రహం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు రన్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూదేశ సార్వభౌమత్వాన్ని, కృతను కాపాడటానికి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం మంచి సందేశాన్ని ప్రజలకు చేరవేస్తుందని పేర్కొన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, భాషలు ఉన్నప్పటికీ పరస్పరం గౌరవం, సహకారంతో అన్ని వర్గాలు ఐక్యంగా



జీవిస్తున్నాయని తెలిపారు. భారత యూనియన్‌లో ఉన్న అనేక సంస్థానాలు దేశంలో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన పాత్ర ఎంతో గొప్పదని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాల వల్ల ఏర్పడ్డ ప్రజాస్వామ్య భారత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కిరణ్ ఖరే మాట్లాడుతూసర్దార్ పటేల్ దేశ ఐక్యత కోసం అఖండ కృషి చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచారని తెలిపారు. నేటి యువత, విద్యార్థులు భారత గౌరవం, సమగ్రత, ఐక్యత గురించి తెలుసుకొని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్, డీఎస్పీ సంపత్ రావు, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రఘు, పోలీసు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రి సురేఖ, ఎంపీ, ఎమ్మెల్యేలు

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)అక్టోబర్31:



హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ఘ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి మంత్రులకు స్వాగతం పలికిన వారిలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాలను ఏరియల్ సర్వే చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ ఎమ్మెల్యేలు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరారు.

# డిఓసి హాల్ లో జిల్లా పోషణ మాస ఉత్సవం కార్యక్రమం



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 31: ఐడిఓసి హాల్ లో జిల్లా పోషణ మాస ఉత్సవం కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ముఖ్యఅతిథిగా, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో పోషణలోపం లేని జిల్లాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. పోషణ లోపం కలిగిన ఉన్న చిన్నారులను ఆకలి పరీక్ష నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంలో హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎస్ ఎస్ ఎఫ్ పి కార్యక్రమంలో 10 స్టెప్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లల అభివృద్ధి పర్యవేక్షణ మేరకు, ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లో ఐసిడిఎస్ శాఖ వారు మరియు ఎమ్ సి హెచ్ పోర్టల్ లో ఆరోగ్య శాఖకు సంబంధించిన వాళ్ళకి ఆరోగ్య పరీక్షల నిర్వహించి ఎమ్ సి హెచ్ పోర్టల్ లో సకాలంలో ఎంట్రీ చేయాలి. ఎస్ ఏ ఎమ్,ఎమ్ ఏ ఎమ్ పిల్లలకి ఆరోగ్యానికి సంబంధించిన తగు సూచనలు సలహాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. తర్వాత పోషణ మాసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,ఎమ్ ఎల్ హెచ్ పి లు,ఎమ్ పి హెచ్ ఎస్,ఏఐఎమ్ఎస్ అధికారులు , టీచర్లు తదిరతలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తితో భేటీ
## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్.పి కిరణ్ ఖరే.



భూపాలపల్లి, భారత శక్తి, అక్టోబర్ 31: శుక్రవారంజిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్పర్సన్ గౌరవనీయులు శ్రీ సి.హెచ్.రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ గారు, ఎస్.పి. కిరణ్ కారే శనివారం భేటీ అయ్యారు. అండర్ ట్రయల్ ప్రిసెనెర్లు మరియు ఇతర అంశాలపై సమీక్షించారు. న్యాయ, పరిపాలన మరియు రక్షణ పరమైన అంశాలపై కలెక్టర్, ఎస్.పి. లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, సి.ఐ. నరేష్ కుమార్, స్పెషల్ పి. పి. ఎన్.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో 73 శాతం ఉత్పత్తి
### ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్




మణుగూరు, అక్టోబర్ 31 (భారతశక్తి): మణుగూరు ఏరియా అక్టోబర్ నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10 లక్షల 36 వేల 500 టన్నులకు గాను 7 లక్షల 52 వేల484 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ అన్నారు. వర్షాల కారణంగా లక్ష్యాన్ని చేధించలేక పొయ్యామని 73శాతం మాత్రమే సాధించామని జియం తెలిపారు. శుక్రవారం జియం కార్యాలయంలోని సమావేశ మందిరంలో విలేకరులతో నెలవారి బొగ్గు ఉత్పత్తి ఉత్పాదక గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 01 ఏప్రిల్, నుండి 31 అక్టోబర్ వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 62 లక్షల 11 వేల టన్నుల లక్ష్యానికి గాను 59 లక్షల31 వేల 117 టన్నులు 95 శాతం సాధించడం జరిగిందన్నారు. అక్టోబర్ నెలలో 6 లక్షల 74 వేల 84 టన్నుల బొగ్గును రవాణా చేయటం జరిగిందన్నారు. 01ఏప్రిల్, నుండి 31 అక్టోబర్ వరకు ప్రోగ్రెస్సివ్ గా 58 లక్షల 39 వేల 525 టన్నులు రవాణా చేశామన్నారు. అక్టోబర్ నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 15 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 64 శాతంతో 9 లక్షల 54 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందన్నారు. సింగరేణి కాలరీస్ సిఎండి బలరాం, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సింగరేణి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నవంబర్ 9న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రవేట్ కంపెనీల భాగస్వామ్యం తో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జియం కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి వెంకట రామరావు, ప్రాజెక్టు అధికారి మణుగూరు ఓసి ఈ. శ్రీనివాస్, ఏజిఎం (ఐఈడి)సిహెచ్ రాంబాబు, జిఎం (పర్సనల్)ఎస్. రమేశ్, డిజిఎం ( ఫైనాన్స్) ఎం. అనురాధా, డివై.సిఎంఓ జ్యోతిర్మై , పర్యావరణ అధికారి జీ.శ్రీనివాస రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, డివై.ఎస్ఈ డివిఎస్ఎన్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో రాష్ట్రీయ ఏకతా దివస్ సందర్భంగా “ఐక్యత కోసం పరుగు”



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 31:(భారత శక్తి):భైంసా టౌన్ పరిధిలో రాష్ట్రీయ ఏకతా దివస్ (రాష్ట్రీయ ఎక్త దివాస్) సందర్భంగా శనివారం “ఐక్యత కోసం పరుగు” (2కే రన్ ఫర్ యూనిటీ) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో భైంసా అదనపు ఎస్పీ అవినాష్ కుమార్, భైంసా సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపీనాథ్ నేతృత్వంలో పరుగు ప్రారంభమైంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, వైద్యులు, కమ్యూనిటీ పెద్దలు, యువకులు, అలాగే వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సహా దాదాపు 150 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ, జాతి ఏకత, ఐక్యత మరియు సామాజిక సౌహార్దం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయన ఐక్యతా స్ఫూర్తిని అనుసరించాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి
## - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### - పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి
### - కంకోల్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 31:

ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం. మునిపల్లి మండలం ,కంకల్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు విధానాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం పెంచి, శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. మనబడి కార్యక్రమంలో నిర్మించిన మధ్యాహ్న భోజన పథకం, షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల వాతావరణం బాగుందని ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజన అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ /మండల ప్రత్యేక అధికారి రామాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సేంద్రియ సాగుతోనే భవిష్యత్తుకు భద్రత
## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్31:

సేంద్రియ పద్ధతిలో పంటల సాగుతోనే భవిష్యత్తుకు భద్రత భద్రత ఉంటుందని ప్రాచీన పంటల సాగు ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.ఝరాసంగం మండలంలోని బిడెకన్నె గ్రామంలో అరణ్య అగ్రికల్చరల్ ఆల్టర్నేటివ్స్%-%లీడ్ నేచురల్ ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృషి సఖి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలంగా, ఆరోగ్యానికి మేలు చేసే పంటల కోసం సేంద్రియ సాగు అత్యంత అవసరం అన్నారు. మన తాతలు సాగు చేసిన సాంప్రదాయ పంటలను తిరిగి అభివృద్ధి చేసేందుకు కృషి సఖి మహిళలు ముందుండాలి అని పేర్కొన్నారు.ఈనెల 27 నుండి 31 వరకు ఐదు రోజులపాటు జరిగిన ఈ శిక్షణలో నారాయణఖేడ్, రాయకోడ్, జహీరాబాద్ డివిజన్లకు చెందిన మొత్తం 15 మండలాల కృషి సఖి మహిళలు శిక్షణలో పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, విత్తన పరిరక్షణ, స్థానిక జీవావరణానికి అనుగుణమైన పంటల సాగు వంటి అంశాలపై నిపుణులు కృషి సఖి మహిళలకు అవగాహన కల్పించారు.చివరి రోజున శిక్షణ పూర్తి చేసుకున్న



కృషి సఖి మహిళలకు కలెక్టర్ ప్రావీణ్య సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి, వ్యవసాయ అధికారి ప్రేమలత, జహీరాబాద్, ఆర్డిఓ దేవుజా,సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, స్థానిక తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మంజుల, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, అరణ్య సీఈఓ పద్మ, ఎల్ ఎన్ ఎఫ్ ఐ నోడల్ ఆఫీసర్ స్నేహా, వివిధ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


## సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 31 :

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా,మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ కలాన్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, నాఫెడ్ వారిచే మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ రైతు సోదరులకు వ్యవసాయ శాఖ నిర్ణయించిన కనీస మద్దతు ధర 5328 రూపాయల ను కల్పించాలనే ప్రధాన లక్ష్యం తో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామన్నారు .అనంతరం , సోయాబిన్ కొనుగోలు కేంద్రం పక్కన ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థులతో మాట్లాడారు . సమస్యల ను అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ వినయ్ , సీనియర్ నేతలు రాంరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు సతీష్ , మాజీ జెడ్పిటిసి అసద్ పటేల్ లు పాల్గోన్నారు .



## ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలి:
### కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్.




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 31 (భారత శక్తి):శుక్రవారం కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఎంపికైన పలు బ్లాకుల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు. పలు సూచికలలో వంద శాతం పురోగతి సాధించాలని పేర్కొన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలను నిరంతరం ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయాలని వివరించారు. విద్య, వైద్యం, పోషక లోపాల నిర్మూలన, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలలో మెరుగైన ప్రగతిని సాధించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి అంబాజీ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భైంసా లో ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 31 (భారత శక్తి):భైంసా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ జిల్లా అంతటా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా,ఎంఎల్ఏ పాయింట్ కార్యాలయంలో . ఏఐటీయూసీ అధ్యక్షులు ముత్యం జెండాను ఎగరవేశారు. తరువాత, కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించి వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏఐటీయూసీ అక్టోబర్ 31, 1920న ముంబైలో స్థాపించబడిందని చెప్పారు. స్వాతంత్ర్యానికి ముందే, ఈ సంస్థ భారతదేశంలో కార్మికుల హక్కులు, సామాజిక న్యాయం మరియు పారిశ్రామిక అభివృద్ధి కోసం గణనీయమైన సేవలను అందించిందని వారు అన్నారు. మరియు స్వాతంత్ర్యం తర్వాత కూడా, ఈ సంస్థ వివిధ పరిశ్రమలు, కర్మాగారాలు, రవాణా మరియు ప్రభుత్వ విభాగాల ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించడంలో చురుకుగా ఉంది. కార్మిక వర్గం లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని వారు అన్నారు. ప్రస్తుత యుగంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ప్రైవేటీకరణ, తక్కువ వేతనాలు మరియు అనిశ్చిత ఉపాధి వంటి సమస్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు ముత్యం, దత్తు,రామ్ చందర్, బీమ్, రాములు, ముత్తన్న, విట్టల్, భూమేష్, ఇబ్బు సహా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికుల సంఘం అధికారులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు, వాగుల,చెరువుల ఆక్రమణలపై అధికారులకు గ్రామస్తుల పిర్యాదు



సూర్యాపేట,భారత శక్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 31:సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములు, వాగులు, నాలాలు కబ్జాలకు గురవుతుండగా, తక్షణమే వాటిని గుర్తించి పరిరక్షించాలని గ్రామస్థులు మండల తహసిల్దార్ జి. చంద్రశేఖర్, మండల ప్రజా పరిషత్ అధికారికి శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ... గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో గ్రామంలో పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాగులు, నాలాలు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవడంతో వర్షపు నీరు నిలిచిపోయి గ్రామంలోని పలు కాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోకి నీరు చేరడంతో చిన్న పిల్లలు, వృద్ధులు వ్యాధుల బారిన పడే ప్రమాదం నెలకొన్నదని పేర్కొన్నారు.గతంలో మన్నా చర్చి వెనుకభాగంలో ఉన్న చిన్న వాగును సమీప భూస్వాములు ఆక్రమించడంతో సహజ నీటి ప్రవాహం అడ్డంకికి గురైందన్నారు. ఫలితంగా పైభాగంలో ఉన్న రైతుల పొలాలకు నీరు చేరక, భారీ వర్షాల సమయంలో గ్రామంలోని ఇళ్లలోకి ప్రవేశించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు.చివ్వెంల రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, పాత వాగులు, దేవదాయ భూములు గత కొంతకాలంగా క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయని వారు ఆరోపించారు. నక్షా ఆధారంగా ఈ భూములను గుర్తించి వాటిని పరిరక్షించాలని అధికారులను, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మళ్లీ రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.ఈ కార్యక్రమంలో బచ్చలి జ్యోతిబాబు, బొడ్డు విజయ్ కుమార్, సిగ పిచ్చయ్య, మోర కోటేశ్వరరావు,వెంకట్ రెడ్డి, అమ్మయ్య, నవీన్,దాసరి నాగేష్, సురేష్, తురక హరీష్, వీర రెడ్డి, శరత్ రెడ్డి,ఇట్టమల్ల వినోద్, గోపయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## ఆసీస్ మీడియా మనసు దోచిన జెమీమా

సాధారణంగా ఆస్ట్రేలియా ఓడిపోతే ప్రత్యర్థి జట్టు, ఆటగాళ్లపై ఆ దేశ మీడియా అక్కసు వెళ్లగక్కుతుంది. ఇందుకు ఎన్నో ఉదాహరణలు. భారత పురుషుల జట్టు బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో గెలిచినా.. యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ మంచి ప్రదర్శన చేసినా ఏదొక కారణం చూపుతూ ఆసీస్ ఓటమిని తక్కువ చేసి చూపించేవి. కానీ, ఈసారి మాత్రం అలా కాదు. ఆ దేశ మీడియా పతాక శీర్షికల్లో టీమ్‌ఇండియా మహిళా బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్‌పై ప్రశంసల వర్షం కురిపించాయి. ఇక తమ జట్టు కెప్టెన్ ఎలీసా హీలీపై విమర్శలు చేశాయి. జెమీమా ఇచ్చిన క్యాచ్‌ను చేజార్చడం వల్లే తమ జట్టు ఓడిపోయిందని అందులో పేర్కొన్నాయి.

స్టన్నింగ్ ప్రదర్శన..

ఆస్ట్రేలియా నిర్దేశించిన 339 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ మరో 9 బంతులు మిగిలిఉండగానే విజయం సాధించింది. జెమీమా రోడ్రిగ్స్ 127 పరుగులతో అజేయంగా నిలిచింది. ఆసీస్ మీడియా ఏబీసీ న్యూస్ జెమీమా ప్రదర్శనను అభినందిస్తూ 'స్టన్నింగ్ ఇన్నింగ్స్. అద్భుతమైన లక్ష్య ఛేదన' అంటూ కామెంట్ చేసింది. ఇక ఫాక్స్ క్రికెట్ కూడా జెమీమాను అభినందిస్తూనే ఎలీసా హీలీని విమర్శించింది.

'ఆస్ట్రేలియా వరల్డ్ కప్ నుంచి నిష్క్రమించడానికి ప్రధాన కారణం క్యాచ్‌లు డ్రాప్ చేయడమే. రికార్డు లక్ష్య ఛేదనలో జెమీమా జీవితకాలం గుర్తుండిపోయే ఇన్నింగ్స్ ఆడింది" అని కథనాల్లో పేర్కొంది. 'గుడ్ మార్నింగ్ ఆస్ట్రేలియా. భారత్ అద్భుతమైన రన్ ఛేజింగ్‌తో వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కథ ముగిసింది' అని పోస్టు పెట్టింది.

## 18వ నంబర్ జెర్సీ ధరించిన రిషభ్ పంత్.. నెట్టింట వైరల్




### అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం..

## ఆసీస్ విజయ లక్ష్యం 126

టీమ్‌ఇండియా, ఆస్ట్రేలియా మెల్‌బోర్న్ వేదికగా రెండో టీ20లో తలపడుతున్నాయి. తొలుత టాస్ గెలిచిన ఆసీస్ బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 18.4 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటైంది. భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా మాత్రమే రాణించారు. మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. ఓపెనర్ అభిషేక్ శర్మ (68బీ 37 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒంటరి పోరాటం చేశాడు. హర్షిత్ రాణా (35బీ 33 బంతుల్లో 3 ఫోర్లు 1 సిక్స్) చెప్పుకోదగ్గ స్కోర్ చేశాడు.

గిల్ (5), సంజు శాంసన్ (2), సూర్యకుమార్ యాదవ్ (1), తిలక్ వర్మ (0), అక్షర్ పటేల్ (7), శివమ్ దూబె (4) విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ 3, జేవియర్ బ్రేట్‌లెట్, నాథన్ ఎల్లిస్ తలో 2, మార్కస్ స్టాయినిస్ 1 వికెట్ తీసుకున్నారు.

## భారత మహిళల జట్టు విజయంపై విరాట్ కోహ్లీ ప్రశంసలు





ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్ సెమీ ఫైనల్ మ్యాచులో ఆస్ట్రేలియాపై అద్భుత విజయాన్ని సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టు)కు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్ అద్భుత బ్యాటింగ్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ ఇన్నింగ్స్, రిచా, దీప్తీ శర్మల ఫైర్ బ్యాటింగ్ పై క్రికెట్ అభిమానులందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీ ) సోషల్ మీడియా వేదిక " (ట్విట్టర్) ద్వారా టీమ్ ఇండియాపై ప్రశంసించారు. ఆయన తన ట్వీట్‌లో, "ఆస్ట్రేలియా వంటి బలమైన జట్టుపై మన జట్టు సాధించిన అద్భుత విజయం. జెమిమా అద్భుత ప్రదర్శనతో గొప్ప ఛేజ్ పూర్తి చేశారు. ధైర్యం, నమ్మకం, ఆత్మవిశ్వాసానికి ఇది నిజమైన ప్రతిరూపం. టీమ్ ఇండియా అద్భుతం!" అని పేర్కొన్నారు. ఈ విజయంతో భారత మహిళా జట్టు ఫైనల్ చేరుకుంది. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులతో పాటు ప్రముఖులు, మాజీ క్రికెటర్లు, రాజకీయ నాయకులు, వ్యాపరవెత్తలు.. భాతర మహిళల జట్టు ధైర్యాన్ని, పోరాటస్ఫూర్తిని ప్రశంసిస్తున్నారు.

## అంత బరువైన బ్యాటా: జెమీమాను చూసి ధోనీ ఆశ్చర్యపడిన వేళ..




మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో సంచలన ఇన్నింగ్స్‌తో టీమ్‌ఇండియాను ఫైనల్‌కు చేర్చిన జెమీమా రోడ్రిగ్స్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఆమె పోరాటం అద్భుతం అంటూ దిగ్గజ క్రికెటర్లు మెచ్చుకుంటున్నారు. ఈ సమయంలో జెమీకి సంబంధించి ఓ పాత వీడియో వైరల్ అవుతోంది. అందులో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తో జరిపిన సంభాషణను జెమీమా పంచుకుంది.

'మీరు ఎప్పుడైనా ధోనీతో మాట్లాడారా? ఆయన ఎలా ఉంటారు?' అని వ్యాఖ్యాత జెమీమాను అడిగారు. దీనికి ఆమె బదులిస్తూ.. "ఒకసారి ధోనీ సర్‌ను కలిశాను. అప్పుడు నా బ్యాట్ బరువెంత అని ఆయన అడిగారు. 1200 గ్రాములని చెప్పాను. నాకంటే బరువైన బ్యాట్ ఉపయోగిస్తున్నావే అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన ఎంతో ఒదిగి ఉండే వ్యక్తి. ఆయన చుట్టూ ఏదో ప్రత్యేక శక్తి ఉన్నట్లు అనిపిస్తుంది" అని తెలిపింది.

"మరోసారి న్యూజిలాండ్‌లో మేమంతా డిన్నర్ చేస్తున్నప్పుడు ధోనీ అక్కడికి వచ్చారు. ఆ వెంటనే అక్కడి వాతావరణం అంతా మారిపోయింది. అప్పుడు కూడా ఆయన చాలా సింపుల్‌గా ఉన్నారు. ధోనీతో మాట్లాడుతుంటే కూడా చాలా కంఫర్టబుల్‌గా అనిపిస్తుంది" అని జెమీమా నాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.

ఈ ప్రపంచకప్ లో తొలి నాలుగు మ్యాచ్‌ల్లో రెండుసార్లు డకౌట్ అయిన జెమీమా.. మరో రెండు మ్యాచుల్లో చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేదు. దీంతో ఆమెను పక్కన పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే న్యూజిలాండ్‌తో జరిగిన కీలక పోరుతో మళ్లీ జట్టులోకి వచ్చిన రోడ్రిగ్స్ 55 బంతుల్లో 76 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఇక సెమీస్‌లో భారీ శతకంతో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లింది.

## 'రీల్స్ కాదు.. రన్స్ చెయ్'..
## బ్యాట్‌తోనే ట్రోలర్లపై రోడ్రిగ్స్ రోరింగ్



ఎప్పుడూ చూసినా మైదానంలో తిరుగుతూ ఉంటావు. రీల్స్ చేసుకుంటూ ఉంటావు. ఆడేదెప్పుడు? అనవసరంగా జట్టులో ఉంచారు".. ఇవీ జెమామీ రోడ్రిగ్స్ గురించి సోషల్ మీడియాలో వచ్చిన ట్రోలింగ్. ఎప్పుడూ నవ్వుతూ ఉండే రోడ్రిగ్స్ ఈ విజయం అనంతరం కన్నీళ్లు పెట్టుకొంది. తన సత్తా ఏంటో క్రికెట్ ప్రపంచానికి చాటి చెప్పింది.

వన్డే ప్రపంచకప్ సెమీస్‌లో ఆసీస్‌పై భారత్ అద్వితీయమైన విజయం సాధించింది. అసాధ్యమనుకున్న టార్గెట్‌ను ఛేదించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇదంతా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తోపాటు జెమీమా రోడ్రిగ్స్ చలవే. మరీ ముఖ్యంగా ఆఖరివరకూ క్రీజ్‌లో ఉండి జట్టును గెలిపించిన రోడ్రిగ్స్ ఇన్నింగ్స్ ఎప్పటికీ మరిచిపోలేం. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా సెమీస్‌కు చేరిన ఆసీస్‌పై 127 పరుగులతో జెమీమా అజేయంగా నిలిచింది. రోడ్రిగ్స్ రోరింగ్ అంటూ అభిమానులు పిలుచుకోవడం వెనక చాలా శ్రమ ఉంది. ఈ గెలుపుతో అప్పటివరకూ ఆమెలో దాగి ఉన్న కన్నీళ్లన్నీ జలజలా బయటకు వచ్చేశాయి. వద్దన్నవారే జట్టులో ఉండాల్సిందే అనే స్థాయికి రోడ్రిగ్స్ చేరుకుంది.

ఆ కన్నీళ్లలో..

సాధారణంగా ప్రపంచ కప్ గెలిస్తేనో లేకపోతే ఏదైనా భారీ టోర్నీలో విజయం సాధిస్తేనో భావోద్వేగానికి గురికావడం సహజం. కానీ, టీమ్‌ఇండియా సెమీస్‌లో ఆసీస్‌పై గెలవడంతోనే సంబరాలు అంబరాన్నంటాయి. శతకంతో జట్టును గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్ అయితే మైదానమంతా కలయతిరుగుతూ కన్నీళ్లు పెట్టుకుంది. సెంచరీ చేసిన తర్వాత కూడా సంబరాలు చేసుకోని ఆమె.. మ్యాచ్ విజయం అనంతరం అభిమానులకు అభివాదం చేస్తూ సందడి చేసింది. నవీ ముంబయి తన హోం గ్రౌండ్ కావడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇలా చేయడానికి మరో కారణం ఆమెపై వచ్చిన ట్రోలింగ్‌కు తన బ్యాటింగే సమాధానం చెప్పిందనే ఆత్మవిశ్వాసమని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం.

రీల్స్ చేస్తుంది.. గిటార్ అంటే ప్రాణం

క్రికెట్‌లోనే కాకుండా జెమీమాకు ఇతర ఆటల్లోనూ ప్రావీణ్యం ఉంది. హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్ కూడా ఆడుతుంది. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే క్రికెటర్. రీల్స్ చేస్తూ సందడిగా ఉంటుంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌కు దాదాపు 1.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇక గిటార్ వాయిస్తూ పాటలు పాడటం ఆమెకెంతో ఇష్టం. ఇన్‌స్టా వీడియోలు చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. అయితే, ఇవన్నీ ఆమెపై ఓ రకంగా ప్రతికూలంగా మారడానికి కారణం. ఏదైనా మ్యాచ్‌లో విఫలమైతే వెంటనే జెమీమాను టార్గెట్ చేసేవారికి ఈ రీల్స్ ఆయుధంగా మారేది. ఎప్పుడు చూసినా రీల్స్, వీడియోలు చేసుకోవడం కాదు ఆటపై దృష్టి పెట్టాలంటూ ఉచిత సలహాలు ఇచ్చేవారు.

అత్యుత్తమ ఫీల్డర్ కూడానూ..

జెమీమా రోడ్రిగ్స్ 2018లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టింది. సన్నగా రివటాలా ఉండే జెమీమా మైదానంలో చాలా చురుగ్గా ఉంటుంది. అత్యుత్తమ ఫీల్డింగ్ నైపుణ్యాలతో జెమీమా రోడ్రిగ్స్ 'జాంటీ రోడ్స్'ను గుర్తుకుతెచ్చేలా ప్రదర్శన ఇస్తుంటుంది.



## ఆసీస్‌పై శతకాల మోత.. చరిత్రలో నిలిచే ఇన్నింగ్స్‌లు

3బలవంతుడిని బలంతోనే కాదు.. బుద్ధితోనూ కొడితేనే విజయం వరిస్తుంది. మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భారత్ సరిగ్గా అదే చేసింది. ఒక్కో పరుగు జోడిస్తూ గెలుపు రుచి చూసింది. ఆస్ట్రేలియాను సెమీస్‌లో ఓడించి ఫైనల్‌కు చేరడం ఇది రెండోసారి. అప్పుడు హర్మన్ ప్రీత్ కౌర్ ఆ బాధ్యత తీసుకోగా.. ఈసారి జెమీమా రోడ్రిగ్స్ చివరివరకూ ఉండి జట్టును విజయతీరాలకు చేర్చింది. ఈ రెండు ఇన్నింగ్స్‌లు చరిత్రను సృష్టించినవే.

అప్పుడు అలా..


అది 2017 వన్డే ప్రపంచ కప్. భారత జట్టుకు సీనియర్ హైదరాబాదీ క్రికెటర్ మిథాలీ రాజ్. ఆమె సారథి. ప్రస్తుత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (%ఝతీఝఅజూతీవవ్ ఝబతీ%) కూడా ఎనిమిదేళ్ల అనుభవం కలిగిన క్రికెటర్. ఇక స్మృతి మంధాన, దీప్తి శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చి నాలుగేళ్లు కూడా కాలేదు. కానీ, ఆ టోర్నీలో భారత్ టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. మూడో స్థానంతో సెమీస్‌కు చేరుకుంది. అక్కడ ఆస్ట్రేలియా ఎదురైంది.

ఓపెనర్లు స్మృతి మంధాన, పూనమ్ రౌత్ త్వరగానే పెవిలియన్‌కు చేరారు. సారథి మిథాలీ భారీ ఇన్నింగ్స్ ఆడలేదు. అప్పుడు క్రీజ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన హర్మన్ (115 బంతుల్లో 171లి) ప్రత్యర్థి బౌలర్లపై సునామీలా విరుచుకుపడింది. హరికేన్ కపిల్‌దేవ్‌లా విజృంభించింది. దీప్తి శర్మ, వేద కృష్ణమూర్తిలతో కలిసి మంచి భాగస్వామ్యాలను నమోదు చేసి భారత్‌కు అద్భుత స్కోరును అందించింది.

తొలి 25 ఓవర్ల ఆటను చూసిన వారెవరూ భారత్ 281 పరుగులు చేస్తుందని ఊహించి ఉండరు. అయితే, మ్యాచ్ 50 ఓవర్లు కాదు సుమా.. 42 ఓవర్ల ఆటే. వర్షం కారణంగా మ్యాచ్‌ను కుదించారు. ఆమె ఇన్నింగ్స్‌లో ఏకంగా 20 ఫోర్లు, 7 సిక్స్‌లు ఉన్నాయంటే ఆ దూకుడు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

అంటే, ఆఖరి 17 ఓవర్లలో భారత్ 180 పరుగులు చేసిందంటే దానికి కారణం హర్మన్. క్రికెట్ పుస్తకంలోని అన్ని షాట్లను ప్రయోగించింది.

# ఈ సీజన్‌లో ఎక్కువగా లభించే ఈ దుంపలను అసలు విడిచిపెట్టకండి.. ఎన్నో లాభాలు పొందవచ్చు..!



కూరగాయలు, ఆకుకూరలు సాధారణంగా మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ కొన్ని రకాల కూరగాయలు మాత్రం కొన్ని సీజన్లలోనే లభిస్తాయి. అలాంటి వాటిల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. వీటినే కొన్ని ప్రాంతాల్లు కంద గడ్డలు అని కూడా పిలుస్తారు. ఇవి చలికాలంలో ఎక్కువగా మనకు అందుబాటులో ఉంటాయి. అయితే పేరుకు దుంపలే కానీ ఇతర దుంపల కన్నా ఇవి చాలా భిన్నంగా ఉంటాయని చెప్పవచ్చు. ఇతర దుంపలతో పోలిస్తే పోషకాల శాతం వీటిల్లో ఎక్కువగా ఉంటుంది. కనుక ఇతర దుంపల కన్నా ఇవి మనకు ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ సీజన్‌లో లభించే చిలగడదుంపలను తరచూ తింటుంటే అనేక పోషకాలు లభిస్తాయి. ఈ దుంపలను తినడం వల్ల మనం అనేక విధాలుగా లాభాలు పొందవచ్చు.

కంటి చూపు మెరుగు పడేందుకు..

చిలగడదుంపల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతుంది. మన శరీరంలో ఇది విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. విటమిన్ ఎ వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. కంటి చూపు పెరుగుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ దుంపలను తినడం వల్ల శరీర భాగాల్లో వచ్చే మంటలను తగ్గించుకోవచ్చు. వీటిని తింటే విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గిపోతాయి.

శ్వాసకోశ వ్యవస్థకు..

చిలగడదుంపలను తినడం వల్ల శరీరంలో ఉండే కఫం కరిగిపోతుంది. గొంతు, ఊపిరితిత్తులు, శ్వాసనాళాల్లో ఉండే కఫం కరిగిపోతుంది. గాలి సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారికి మేలు జరుగుతుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం పొందవచ్చు. బ్రాంకైటిస్ ఉన్నవారు ఈ దుంపలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిల్లో విటమిన్ సి, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి బ్రాంకైటిస్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఈ దుంపల్లో అధికంగా ఉండే బీటా కెరోటిన్, మెగ్నిషియం, బి విటమిన్లు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయం చేస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

అధిక బరువు తగ్గేందుకు..

ఈ దుంపల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్న వారు చిలగడదుంపలను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఇక దుంపలు అయినప్పటికీ వీటిని తింటే షుగర్ లెవల్స్ ఏమాత్రం పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్ తగ్గేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు సైతం నిరభ్యంతరంగా ఈ దుంపలను తినవచ్చు. ఇలా ఈ దుంపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# వయసు గురించి అంత భయమెందుకు



గతేడాది 'స్త్రీ 2' చిత్రంలోని 'ఆజ్ కీ రాత్' పాటతో కుర్రకారుని విశేషంగా అలరించింది తమన్నా. ఆ తర్వాత 'ఓదెలా 2' చిత్రంలోనూ నాయికగా ప్రధాన పాత్ర పోషించింది. ఇలా తెరపై వైవిధ్యమైన పాత్రలతో అటు కథానాయికగానూ.. ఇటు ప్రత్యేక గీతాల్లో తనదైన స్టెప్పులతోనూ అలరిస్తోందీ భామ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా చిత్ర పరిశ్రమలోని మార్పులు గురించి పలు అంశాలను పంచుకుంటూ, వయసు గురించి ఎందుకు భయపడతారంటూ ప్రశ్నిస్తోంది. "నేడు చిత్రపరిశ్రమలో 30 ఏళ్ల వయసున్న మహిళల పట్ల సానుకూల మార్పు కనిపిస్తోంది. దర్శకులు నటీమణుల కోసం వయసుని పరిగణనలో ఉంచుకుని పరిణతి చెందిన పాత్రలను ప్రత్యేకంగా సృష్టించి మరీ రాస్తున్నారు. ఇప్పుడు ఇండస్ట్రీలో వచ్చిన మార్పులతో నటులు వయసుతో సంబంధం లేకుండా నటనను కొనసాగించవచ్చని నమ్ముతున్నాను. నా ఇరవైల చివరిలో ఉన్నప్పుడు అదృష్టవశాత్తూ పరిశ్రమ ఇలాంటి వైవిధ్యమైన పాత్రలు రాయడం ప్రారంభించింది. చాలా మంది వయసు పెరగడాన్ని ఏదో ఒక వ్యాధిలా భావిస్తున్నారు. కానీ వయసు జీవితంలో చాలా అద్భుతమైనది. అలాంటి దాని గురించి ఎందుకు అంతగా భయపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు"అని చెప్పింది. తమన్నా తదుపరి షాహిద్ కపూర్‌తో కలిసి విశాల్ భరద్వాజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'ఓ రోమియో'లో కనిపించనుంది.

# ప్రశాంత్ వర్మకు మేం అడ్వాన్స్ ఇవ్వలేదు: రూమర్స్‌ను ఖండించిన నిర్మాణ సంస్థ




దర్శకుడు ప్రశాంత్ వర్మ కు తాము అడ్వాన్స్ ఇవ్వలేదని తెలుపుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట పోస్ట్ పెట్టింది. ఇటీవల వరుస సినిమాలు ప్రకటించిన ప్రశాంత్ వర్మ.. వీటి కోసం కొన్ని నిర్మాణ సంస్థల నుంచి అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆ నిర్మాణ సంస్థల జాబితాలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉండడంతో తాజాగా దీనిపై స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.

"డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఏ ప్రాజెక్ట్ కోసమూ అడ్వాన్స్ ఇవ్వలేదు. మాకు, దర్శకుడికి మధ్య వ్యాపారపరమైన ఒప్పందాలు జరగలేదు. ఏదైనా వార్తను ప్రచారం చేసేముందు అందులో నిజానిజాలు తెలుసుకోవాలని కోరుతున్నాం. ఇలాంటి వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం" అని నోట్ విడుదల చేసింది. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం చాలా స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'మహాకాళీ', 'అధీర'లను ప్రకటించారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఒక సినిమా విడుదలవుతుందని ఆయన తెలిపారు.

# ఎదలో పోటెత్తు సంద్రం.. ఎవడికి తలవంచని గుణం



%'కాంత' చిత్రంతో నవంబరులో థియేటర్లలో సందడి చేయనున్నారు హీరో దుల్కర్ సల్మాన్. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని సెల్వమణి సెల్వరాజ్ తెరకెక్కించారు. రానా దగ్గుబాటి, దుల్కర్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ నిర్మించారు. సముద్రఖని కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే 'రేజ్ ఆఫ్ కాంత' పేరుతో ఓ ఆంథమ్‌ను విడుదల చేశారు. "ఎదలో పోటెత్తు సంద్రం.. ఎవడికి తలవంచని గుణం.." అంటూ తెలుగు, తమిళం, ఇంగ్లిష్ భాషల మేళవింపుగా సాగే ఈ ర్యాప్ గీతానికి ఝాను చాంతర్ స్వరాలు సమకూర్చారు. తెలుగు ర్యాప్‌ను అభినవ కవి స్వయంగా రచించి.. ఆలపించారు. "సినిమా స్వర్ణయుగంగా పేర్కొనే 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే కథతో రూపొందిన చిత్రమిది. దుల్కర్, భాగ్యశ్రీల నటన.. వాళ్ల పాత్రలు ఆశ్చర్యపరిచేలా ఉంటాయి" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి కూర్పు: లెవెల్లిన్ ఆంథోని గోన్సాల్వేస్, ఛాయాగ్రహణం: డాని శాంచెజ్ లోపెజ్.

# బేబీ డాక్టర్‌ని కాస్తా యాక్టర్‌నయ్యా



'ప్రేమలు'తో కుర్రకారుని అలరించిన మలయాళీ భామ మమితా బైజు.. ప్రస్తుతం వరుస అవకాశాలతో జోరుమీదుంది. ఇటీవలే 'డ్యూడ్'తో మెప్పించిన ఈమె.. తన తండ్రిలా డాక్టర్ కావాలనుకుందట. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మమిత తన సినీ కెరీర్ గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది. "మా నాన్న డాక్టర్. నేను ఆయన క్లినిక్‌కి వెళితే.. అందరు నన్ను 'బేబీ డాక్టర్' అని పిలుస్తుంటారు. ఆయన దగ్గరకు సంతోషంగా కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చే రోగులను చూసినప్పుడు సంతోషంగా అనిపిస్తుంది. నాకు ఆ వృత్తి పట్ల చాలా గౌరవం ఉంది. నేను కూడా వైద్యురాలు కావాలని ఆశపడ్డాను. కానీ సినిమా నా జీవితంలోకి అనుకోకుండా వచ్చింది. 9వ తరగతిలో ఉన్నప్పుడు నాకు 'సర్వోపరి బాలక్కారన్' చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ సినిమాను మా నాన్న స్నేహితుడే నిర్మించారు. ఆయనే నన్ను ఆడిషన్స్‌కు వెళ్లమని ఎప్పుడూ చెప్తుండేవారు. ఆ సినిమా తర్వాత ఎన్నో అవకాశాలు వచ్చాయి. నెమ్మదిగా నటనను ఆస్వాదించడం, ఇష్టపడడం ప్రారంభించా. సినిమాతో మంచి బంధం ఏర్పడింద"ని చెప్పుకొచ్చింది.

# 'బాహుబలి: ది ఎపిక్' రివ్యూ.. రెండు భాగాలను కలిపి జక్కన్న ఎలా మలిచారంటే



పదేళ్ల కిందట అప్పటి మార్కెట్ లెక్కలకి రెట్టింపు వ్యయంతో నిర్మితమై ప్రేక్షకుల ముందుకొచ్చింది 'బాహుబలి: ది బిగినింగ్'. ఆ తర్వాత రెండేళ్లకు కొనసాగింపు చిత్రంగా 'బాహుబలి: ది కన్‌క్లూజన్' విడుదలైంది. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడు?అనే ప్రశ్నతో తొలి సినిమా ఆసక్తిని రేకెత్తించగా, ఆ ప్రశ్నకు సమాధానంగా రెండో సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. చందమామ కథల్లోనో లేదంటే కలల్లోనే సాధ్యం అనిపించే అందమైన మాహిష్మతి రాజ్యాన్ని ఈ సినిమాతో ఆవిష్కరించి అబ్బురపరిచారు అగ్ర దర్శకుడు రాజమౌళి భారీ కథలకు పట్టం కట్టి తెరపైకి తీసుకొచ్చేలా... ఒక కథని రెండు భాగాలుగా తెరకెక్కించేలా... ఇలా చిత్ర పరిశ్రమకు ఎన్నెన్నో కొత్త దారుల్ని చూపించిన సినిమాలు ఇవి. విడుదలైన పదేళ్ల తర్వాత మరొక కొత్త ట్రెండ్‌కి శ్రీకారం చుడుతూ... రెండు భాగాల్నీ కలిపి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు దర్శకనిర్మాతలు. మరి బాహుబలి: ది ఎపిక్ ఎలా ఉంది?( ఒక టికెట్‌పై రెండు సినిమాల్ని చూసిన అనుభూతిని పంచుతుందా?తెలుసుకుందాం...

'బాహుబలి' సినిమాల్లో కథ అందరికీ తెలిసిందే. ఈసారి కథ కంటే కూడా మహిష్మతి ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడటానికీ, రెండు భాగాలు కలిపి చూసినప్పుడు పాత్రలు పంచే ఆ అనుభూతి ఎలా ఉంటుందో అస్వాదించడానికీ వెళతారు ప్రేక్షకులు. అయితే కథ తెలిసినవాళ్లకయినా.. తెలియనివాళ్లకైనా సరే 'బాహుబలి : ది ఎపిక్' ఓ కొత్త సినిమా చూసిన అనుభూతిని పంచుతుంది. అందరినీ మరోసారి మాహిష్మతి ప్రపంచంలో లీనం చేసి, పాత్రలతో కలిసి ప్రయాణం చేయించారు దర్శకుడు రాజమౌళి. అలాగని ఇందులో కొత్త సన్నివేశాలేమీ జోడించలేదు. ఒకట్రెండు డైలాగులు తప్ప అదనంగా ఏమీ ఉండవు. రాజమౌళి తెరపై చూపించిన మాహిష్మతి రాజ్యాన్ని, లార్జర్ దేన్ లైఫ్ విజువల్స్‌ని, యుద్ధాన్నీ, శక్తివంతమైన పాత్రల పరిచయాన్ని చూపించి మొదటి పార్ట్‌కు విజయాన్ని కట్టబెట్టారు. అయితే ది కన్‌క్లూజన్ సినిమాతో అసలు సిసలు జక్కన్న మేజిక్ ఏమిటో తెరపై కనిపించింది. భావోద్వేగాల జడిలో అందరినీ ముంచేశారు. అందుకే ఆ చిత్రానికి అప్పట్లో అంతటి విజయం దక్కింది. ఇప్పుడు ఆ రెండు భాగాల్ని కలిపి చూస్తునప్పుడు.. ఒకవైపు థ్రిల్ చేసే హీరోయిక్ హై మూమెంట్స్, మరోవైపు కథలోని భావోద్వేగాలు మనసుల్ని కట్టిపడేస్తూ ఎపిక్ అనుభవాన్ని పంచుతుంది.

సినిమాని కొత్తగా ఎడిట్ చేసినా.. స్క్రీన్‌ప్లేలో మార్పులేమీ లేవు. తొలి భాగం సినిమాని ప్రథమార్ధంలోనూ, రెండో సినిమాని ద్వితీయార్ధంలోనూ చూపించారు. ప్రథమార్ధంలో పచ్చబొట్టేసినా పాటతోపాటు, శివుడు, అవంతిక పాత్రల మధ్య లవ్ ట్రాక్‌కి కోత పెట్టారు. ఆ ఎపిసోడ్ కథనంతా రాజమౌళి తన వాయిస్ ఓవర్‌తో చెప్పేశారు. ఆ తర్వాత కీలక సన్నివేశాల్ని చూపిస్తూ కథని వేగంగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. ప్రథమార్ధంలో యుద్ధం ఎపిసోడ్స్‌నీ కొంచెం కుదించి చూపించారు. దాంతో అవి మరింత పదునుగా అనిపిస్తాయి. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడో తెలుసుకునేందుకు ఇప్పుడు రెండేళ్లు ఎదురు చూడాల్సిన అవసరం లేదని సూచిస్తూ తొలి భాగాన్ని ముగించారు రాజమౌళి

'బాహుబలి


:ది ఎపిక్'.. ఎడిటింగ్‌లో తొలగించినవి ఇవే: రాజమౌళి

'బాహుబలి: ది కన్‌క్లూజన్' కథతో ద్వితీయార్ధాన్ని భావోద్వేగ భరితంగా చూపించి ప్రేక్షకులను మరోసారి కట్టిపడేశారు. ప్రతి ఎపిసోడ్ హైలెట్‌గా నిలుస్తుంది. రెండు భాగాల్లో తొంభై నిమిషాలకుపైగా సన్నివేశాలను తొలగించినా ఆ ప్రభావం సినిమాపై పెద్దగా కనిపించనివ్వకపోవడం విశేషం (%దీ్ఝుఫ్త్రబఝశ్రీఱ: ఠ్త్రవ జుజూఱఓ వీశీజఱవ =వజఱవఓ%). ఒక సినిమాలో అమాంతం సన్నివేశాలు మారినప్పుడు సంగీతం పరంగానూ, విజువల్ కోణంలోనూ సమస్యలొస్తుంటాయి. ఆ విషయాలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని రీవర్క్ చేసినట్టు అనిపిస్తుంది.

చాలా రోజుల తర్వాత పెద్ద తెరపైన ప్రభాస్ రాయల్ లుక్‌ని చూడటం అభిమానులకైతే ఓ పండగ అనుభవమే. ప్రభాస్ )ని మళ్లీ అలాంటి డైనమిక్ లుక్‌లో, అంత హుషారుగా ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఆశని, ఉత్సుకతని రేకెత్తిస్తుందీ చిత్రం. భల్లాలగా రానా దగ్గుబాటిని తప్ప మరొకరిని ఊహించుకోలేం అన్నట్టుగా ఆయన అభినయం మరోసారి మైమరిపిస్తుంది. కట్టప్పగా సత్యరాజ్, శివగామిగా రమ్యకృష్ణ, దేవసేన పాత్రలో అనుష్క, అవంతికగా తమన్నా కనిపించిన తీరు, అభినయం సినిమాని మళ్లీ మళ్లీ చూసేలా చేస్తాయి. సాంకేతిక బృందాల అత్యుత్తమ ప్రతిభ ఈ సినిమాలో కనిపిస్తుంది. కీరవాణి సమకూర్చిన సంగీతం కొత్త హంగుల్ని అద్దుకుని మరింత కొత్తగా వినిపించింది. నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉంది. మారిన సాంకేతికతకి అనుగుణంగా సంగీతం, విజువల్స్‌కు కొత్త హంగుల్ని సంతరించుకోవడం %-%ది ఎపిక్%-%కి మరింతగా కలిసొచ్చింది. ఎడిటింగ్ బాగా కుదిరింది. నాణ్యమైన, ప్రామాణికమైన విజువల్ ఎఫెక్ట్స్‌కి ఓ మచ్చుతునక ఈ సినిమా. యాక్షన్ కొరియోగ్రఫీ కూడా అంతే.

భారతదేశంలో పాన్ ఇండియా ట్రెండ్‌కి శ్రీకారం చుట్టిన బాహుబలి.. సినీ వ్యాపార ముఖచిత్రాన్నే మార్చేసింది. రెండు భాగాలుగా సినిమాలే కాకుండా, దీని మేకింగ్ ప్రయాణం కూడా డాక్యుమెంటరీగా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చింది. రెండు భాగాలను కలిపి ఒక సినిమాగా తీసుకొచ్చే ఓ కొత్త దారిని 'బాహుబలి: ది ఎపిక్' చూపించింది. ఈ దారిలో మరిన్ని సినిమాలు నడుస్తాయేమో చూడాలి. బాహుబలి ప్రయాణం ఇక్కడితో ఆగేది కాదు, ఇంకా కొనసాగుతూనే ఉంటుందని చాటి చెబుతూ ఇందులోని పాత్రలతో 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' అనే ఓ యానిమేషన్ సినిమాని తీసుకొస్తోంది చిత్రబృందం. ఆ సినిమా ప్రచార చిత్రాన్నీ బాహుబలి: ది ఎపిక్ సినిమా (%దీ్ఝుఫ్త్రబఝశ్రీఱ: ఠ్త్రవ జుజూఱఓ వీశీజఱవ%)లో ప్రదర్శించారు. ప్రపంచవ్యాప్తంగా యానిమేషన్ సినిమాల హవా సాగుతున్న ఈ దశలో చేస్తున్న ఈ ప్రయత్నం ఇంకెన్ని సంచలనాల్ని సృష్టిస్తుందో చూడాలి.

# తాను కోరుకున్నప్పుడే వస్తాడు 'కింగ్'


షారుక్ ఖాన్

సినిమాల్లో తన యాక్షన్‌తో అదరగొట్టమే కాకుండా.. అవకాశం వచ్చినప్పుడల్లా సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానులతో ముచ్చటిస్తుంటారు బాలీవుడ్ అగ్రహీరో షారుక్ ఖాన్. ఈ నేపథ్యంలోనే గురువారం ఎక్స్ వేదికగా ఆస్క్‌ఎస్‌ఆర్‌కే పేరుతో అభిమానులతో ముచ్చటించారు. 'మీరు ఎందుకు ఇంత అందంగా ఉన్నార'ంటూ ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు.. "70ఏళ్లలో సూపర్.. ఎనభై ఏళ్ల వయసులో ఆకర్షణీయంగా.. ఇలా వయసు పెరిగే కొద్దీ నేను మరింత మెరుగ్గా కనిపిస్తాన'ని అన్నారు. 'కింగ్' సినిమా టైటిల్ రివీల్ కోసం షారుక్.. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్‌ను అభ్యర్థిస్తూ.. 'నువ్వు నాలాగే మారిపోయావు. సూటిగా అడిగిన ప్రశ్నలకు నిగూఢ సమాధానాలు ఇస్తున్నావు. దయచేసి కనీసం టైటిల్ అయినా రివీల్ చేయండి అంతే" అంటూ ఓ సందేశాన్ని పంపారు. దీనికి 'ఒక రాజు రావాల్సినప్పుడు కాదు.. తాను కోరుకున్నప్పుడు వస్తాడు' అంటూ సమాధానమిచ్చారు సిద్ధార్థ్.



# స్థానికంగా ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

* ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి
* స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

ఎల్బీనగర్, అక్టోబర్ 31 (భారత శక్తి): స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారానికి ప్రభుత్వం ఒత్తిడి తీసుకువొచ్చే విధంగా ఉద్యమాలు చేయాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బోడపూడి వెంకటేశ్వర రావు స్మారక కేంద్రం సిఐటియు కార్యాలయంలో చైతన్యపురి డివిజన్లోని దిల్సుఖ్నగర్ ఎర్వుల నర్సింహా అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు.. అధికారంలోకి వచ్చినా అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందనేది స్థానిక ఎమ్మెల్యేలను నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు.రంగారెడ్డి జిల్లాలో ప్రధానంగా భూసమస్యలు ఉన్నాయని ఆ భూ సమస్యలు పరిష్కారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ధరణి పేరుతో నాటి ప్రభుత్వం దగా చేసిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పేరుతో ఆర్వోఆర్ చట్టం తీసుకు వచ్చిందన్నారు. కనీసం భూ భారతితోనైనా రైతుల భూ సమస్యలు తీరుతాయని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ధరణికి.. భూ భారతికి పెద్దగా తేడా ఏమీ లేదన్నారు. పేర్లు మార్పు తప్ప రైతులకు పెద్ద ప్రయోజనం లేదన్నారు. రెవెన్యూ సదస్సుల పేరుతో అధికారులు, ప్రభుత్వం కాలయాపన చేసింది తప్ప రైతుల సమస్యలు పరిష్కారించ లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ డి. రాంచందర్, కందుకూరి జగన్, డి. జగదీశ్, మల్లెపాక వీరయ్య, కట్ట శ్రీను, ఎం గోపి నాయక్, గంధం మనోహర్, కదారి రాములు, కె కృష్ణ తదితరులు పాల్గొన్నారు .



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో చిగిరింత పారిజాత రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ ప్రచారంలో భాగంగా రెహ్మత్ నగర్ లోని 103వ బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జూబ్లిహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ క్రికెటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజారుద్దీన్ మంత్రిగా పదవి చేపట్టిన సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచ కాల్చి సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, రాకేష్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి

* ఘనంగా ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
* విఎస్. బోస్, ఏఐటీయూసీ
* మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి): కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్. బోస్ అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఏఐటీయూసీ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఉన్న కార్మిక జెండాను ఏఐటీయూసీ సీనియర్ నేత ఎస్.శంకర్ రావు ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్. బోస్ మాట్లాడుతూ,బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మిక వర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి,అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు, పెట్టుబడు దార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మిక వర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని సామ్రాజ్య వాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా "వయోజన ఓటింగ్" హక్కుతో ఒక "రాజ్యాంగ సభ"ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. ఈ డిమాండ్ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు.ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించింది. అందువల్లనే, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగింది. కానీ వాటి అమలులో మాత్రం ప్రభుత్వాలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. న్యాయ స్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు. ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా "శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026" పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధర్మేంద్ర, సత్య ప్రసాద్, ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల, ఏఐటీయూసీ నేతలు నారా నర్సింహా,బాబురావు, రాఘవేంద్ర, శ్రీనారాయణ,మోహన్,ఎల్లయ్య,,కోల యనంద్,నర్సింహా రావు, ,స్వామి దాస్, శ్రీనివాస్, నగేష్,ఆనంద్,గిరిబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# 'రన్ ఫర్ యూనిటీ' ప్రోగ్రామ్ నిర్వహించిన సరూర్ నగర్ పోలీసులు

ఎల్బీనగర్, అక్టోబర్ 31 (భారత శక్తి): సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి సందర్భంగా (రాష్ట్రీయ ఎక్తా దివాస్) "రన్ ఫర్ యూనిటీ " ప్రోగ్రామ్ ను సరూర్ నగర్ పోలీస్ వారి ఆద్వర్యంలో శుక్రవారం ఉదయం 07 గంటలకు 3కే రన్ నిర్వహించారు.. ఈ 3కే రన్ విక్టోరియా మోమోరియల్ స్కూల్ గ్రౌండ్ నుండి తహసీల్దార్ ఆఫీసు మెయిన్ రోడ్, చౌడీ మీదుగా సరూర్ నగర్ చెరువు కట్ట వరకు వెళ్ళి, తిరిగి విక్టోరియా మోమోరియల్ స్కూల్ గ్రౌండ్ కి వచ్చి ముగించారు..ఈ రన్ లో ఎల్బీనగర్ డివిజన్ ఏసీపీ ఏ. క్రిష్ణయ్య,సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి ఎల్బీనగర్ జోన్ ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ షకీర్ హుస్సేన్, ఎల్బీనగర్ జోన్ ఎస్ఓటీ ఏసీపీ సత్తయ్య, ఎస్ఓటీ ఇన్స్ పెక్టర్ వెంకటయ్య, సరూర్ నగర్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు మరియు చుట్టుప్రక్కల నుండి వచ్చిన వివిధ కాలనీ ప్రజలు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు..

# బోడా శివ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

* కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 31: ఖమ్మం జిల్లా జగ్గియ్య తండా గ్రామానికి చెందిన బోడా సుశీల భర్త బోడా శివ (28) ప్రేమ వివాహం చేసుకున్నారు. బోడ శివ కార్ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ దంపతులకు ఒక కుమారుడు వయస్సు (7) జన్మించాడు. గత కొంత కాలంగా వీధి రౌడీ షీటర్ వినయ్ లైంగిక వేధింపులకు గురి చేసి సుశీల ను హత్య చేశాడు. బోడా సుశీల భర్త బోడా శివ కుటుంబాన్నీ వైఎస్ఆర్సిపి నాయకులు పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకొని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు, నాయకులు గణపారపు మురళి బోడా శివ కుటుంబానికి 15 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. వైయస్సార్ సిపి పార్టీ మీ కుటుంబానికి అండగా ఉండమని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మర్రి దిలీప్ వైస్సార్ నరేష్, కార్తీక్, నాగ కైకొండే గూడెం, రాజేష్ అశోక్, దిలీప్, కార్తీక్, అరుణ్, పవన్, బాబు, అంజి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సాహితీవేత్త చౌడూరి కి "సాహితీ రత్న" పురస్కారము

హైదరాబాద్, అక్టోబర్ 31(భారత శక్తి ప్రతినిధి): ప్రముఖ సాహితీవేత్త, విద్యావేత్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ చౌదూరి నరసింహారావు కు 'సాహితీ రత్న' అరుదైన గౌరవం లభించింది. ఇటీవల చిక్కా రామదాసు స్వర్గస్తులయ్యారు. వారి స్మృత్యర్థం కుటుంబ వారి అభిమానులు, కుటుంబ సభ్యులు కలిసి చిక్కా రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ సంస్థను ఏర్పాటు చేశారు. ఆ సంస్థ ఆధ్వర్యాన చిక్కా రామదాసు స్మారక పురస్కార ప్రదానోత్సవ సభ త్యాగరాజ గాన సభలోని కళా సుబ్బారావు కళావేదిక మీద జరిగింది. ఈ ప్రథమ స్మారక పురస్కార ప్రధానోత్సవ సభలో న్యూ నాగోల్ కు చెందిన ప్రముఖ కవి, పండి తుడు, విమర్శకుడు, విశ్లేషకుడు శ్రీ చౌదూరి నరసింహా రావు కు 'సాహితీ రత్న' బిరుదు పురస్కా రాన్ని ఆ సంస్థ నిర్వాహకులు అందజేశారు.శ్రీచౌదూరి నరసింహారావు గత నలుబదేళ్ళుగా తెలుగు సాహిత్య రంగానికి చేస్తున్న ఎనలేని సేవలను దృష్టియందుంచుకొని ఈ పురస్కారంతో వారిని గౌరవిస్తున్నామని తెలియజేస్తూ..ఆగస్టు నెలలో నెల్లూరు లో జరిగిన తెలుగు భాషా ఉత్సవాలలో నరసింహారావు గారు తెలుగు భాషా సేవా పురస్కారం అందుకున్నారని వారి సేవకిది తగిన గుర్తింపని చిక్కా రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ చిక్కా దేవదాసు, శ్రీ బింగి నరేంద్ర గౌడ్ లు తెలిపారు. పురస్కార గ్రహీత శ్రీ చౌడూరి నరసింహారావు మాట్లాడుతూ, స్వర్గీయ రామదాసు గారు నాకు మా నాన్నగారికి మంచి సాహితీ మిత్రులని, వారు చక్కనైన భాషతో చిక్కనైన భావంతో లెక్కకు మించిన సన్మాన పత్రాలు వ్రాసారని, పద్య రచనలో వారు సిద్ధహస్తులని డాక్టర్ సినారె గారిచే 'పద్య కంఠీరవ' అనే బిరుదును పొందిన ప్రతిభావంతులని కొనియాడుతూ, వారు లేని లోటు తెలుగు సాహిత్యానికి పూడ్చలేనిదంటూ తమ బాధను వ్యక్తం చేస్తూ, వారి స్మారక పురస్కారం నాకు లభించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, నాకు పురస్కారాన్ని ఇచ్చి సత్కరించిన చిక్కా రామదాసు గారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమానికి చిక్కా రామదాసు గారి అభిమానులు, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన సుమారు 140 కవులు, కళాకారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముందు జరిగిన సినీ సంగీత విభావరి అందరినీ ఎంతో ఆకట్టుకుంది.

# రాష్ట్ర స్థాయి బాలబాలికల క్రీడా పోటీలను విజయవంతం చేయండి

: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, అక్టోబర్ 31 (భారతశక్తి): పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 8,9,10 న జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) ప్రజా భవన్ లో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డికి ఉమ్మడి జిల్లా మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలో 17 సంవత్సరాల బాలబాలికల ఉమ్మడి 10 జిల్లాల నుండి పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారిని జాతీయస్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లా చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఏజెన్సీ గిరిజన జిల్లా భద్రాద్రి లోని పినపాక మండలం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు దేశంలోని అన్ని రాష్ట్రాల క్రీడాకారులు, కేంద్ర పాలిత క్రీడాకారులు సుమారు 650 పాల్గొంటారని తెలిపారు. మణుగూరు పట్టణ, పినపాక ప్రముఖుల సహాయ సహకారాలతో క్రీడలను వీక్షించేందుకు వచ్చే అతిథులు, క్రీడాకారులకు ఎటువంటి అవాంతరాలు చోటుచేసుకోకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. చరిత్రలో నిలిచి పోయే విధంగా అంగరంగ వైభవంగా జరిపించడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి పోటీలు మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జరగడం వలన గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఆసక్తి పెరిగి వారు కూడా క్రీడా రంగంలో రాణించడాని కి అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం క్రీడా పోటీలకు ఆహ్వానం పలికే పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎంపీడీఓ సంకేత్, ఎంపిఓ వెంకటేశ్వర్లు,ఈడి వీరన్న, ఎమ్ ఈ ఓ కొమరం నాగయ్య, పినపాక మాజీ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను కారణంగా 12 జిల్లాల్లో తీవ్ర నష్టం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి): 'మొంథా' తుపాను కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై సమగ్ర నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్ద ఉన్న సమాచారాన్ని కూడా కలెక్టర్లకు అందజేయాలని సూచించారు. అన్ని నివేదికలను క్రోడీకరించి నిర్దిష్ట నమూనాలో కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని ఆయన అన్నారు. తుపాను నష్టాల నేపథ్యంలో కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి కృషి చేయాలని, ఈ విషయంలో అధికారులు అలసత్వం వహించకూడదని ఆదేశించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. తెలంగాణ ధనిక రాష్ట్రమైనప్పటికీ, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వదులుకునే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం అందజేస్తుందని ప్రకటిచారు. ఇళ్లు నీట మునిగిన బాధితులకు రూ. 15 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గుడిసెలు కోల్పోయిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద గృహాలు మంజూరు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎకరా పంట నష్టానికి రూ. 10 వేలు, ఆవులు, గేదెలు మరణిస్తే రూ. 50 వేలు, మేకలు, గొర్రెలు మరణిస్తే రూ. 5 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## తుపాను నష్టంపై ప్రధాని మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడతా



అమరావతి, అక్టోబర్ 31 (భారత శక్తి): మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో జరిగిన ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వానికి తక్షణమే ప్రాథమిక నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలని, తుది నివేదిక అందేలోపు తక్షణ సాయం కోరాలని సూచించారు. ఈ విషయమై తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడతానని ఆయన తెలిపారు. తుఫాన్ అనంతర సహాయక చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాల నుంచి యుద్ధప్రాతిపదికన నీటిని మళ్లించి రైతులను ఆదుకోవాలని సీఎం స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి, శనివారం నాటికల్లా ఆ నీటిని పూర్తిగా మళ్లించే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. పంట దిగుబడి తగ్గిపోకుండా ఉండేందుకు శాస్త్రవేత్తల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బాపట్ల జిల్లాలోనే అత్యధికంగా 60 శాతం వ్యవసాయ క్షేత్రాలు నీట మునిగినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాపట్ల జిల్లాలో ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని అధికారులు సీఎంకు హామీ ఇచ్చారు. మరోవైపు, కృష్ణా నదిలో వరద ఉధృతి ప్రస్తుతం తగ్గిందని అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 100 మంది సిబ్బందిని గుర్తించి సన్మానించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు.

## అమెరికాభారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

అమెరికా, అక్టోబర్ 31: భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## శ్రీ వర్షితది ఆత్మహత్యేనా? అనుమానాలున్నాయి



హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి): గురుకుల పాఠశాల విద్యార్థిని శ్రీ వర్షిత మృతి ఘటనపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజురాబాద్ మండలం రాంపూర్‌లోని శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన కవిత, ఆమె తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై, స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. "ప్రతిపక్ష నేతలపై, ప్రత్యర్థులపై సిట్‌లు వేసే ఈ ప్రభుత్వం, ఒక విద్యార్థిని మృతి లాంటి తీవ్రమైన విషయంలో ఎందుకు మౌనంగా ఉంది? ఈ ఘటన జరిగి వారం రోజులు దాటినా విచారణలో ఎలాంటి పురోగతి లేదు. మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణ జరిపిస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం" అని కవిత మండిపడ్డారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో 110 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారని, ఆ తల్లిదండ్రుల ఉసురు ప్రభుత్వానికి తప్పక తగులుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చదువులో చురుగ్గా, ధైర్యంగా ఉండే శ్రీ వర్షిత ఆత్మహత్య చేసుకుందంటే ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయని కవిత అన్నారు. "ఆత్మహత్యకు కేవలం గంట ముందు తల్లిదండ్రులతో ఆనందంగా మాట్లాడిన అమ్మాయి అకస్మాత్తుగా ఎలా చనిపోతుంది? ఈ అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే" అని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఘటనపై బాధ్యత తీసుకుని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తెలంగాణ జాగృతి అండగా ఉంటుందని కవిత హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. తక్షణమే ఈ కేసుపై సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించాలని ఆమె పునరుద్ఘాటించారు.

## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్..

### అల్లా పేరు మీద ప్రమాణం

హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి): భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. అల్లా పేరు మీద అజారుద్దీన్ ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర కేబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం పూర్తయిన అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, నేతలు అజారుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా మధ్యాహ్నం 12:25 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం కేవలం 9 నిమిషాల్లోనే ముగియడం గమనార్హం. మరోవైపు, అజారుద్దీన్ కు ఏ శాఖ కేటాయిస్తారనే విషయం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు

హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి): హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణలపై బోరబండ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. పార్టీ గుర్తుతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుతో ఉన్న ఓటర్ స్లిప్పులను ప్రజలకు పంచుతున్నారని కాంగ్రెస్ మీడియా, కమ్యూనికేషన్ ఛైర్మన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇది ఎన్నికల నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నేరుగా రిటర్నింగ్ అధికారికి (ఆర్వో) లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి చేసిన ఫిర్యాదును స్వీకరించిన రిటర్నింగ్ అధికారి, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఆర్వో ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన బోరబండ పోలీసులు, మాగంటి సునీతపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## శత్రువుల ఇంట్లోకి చొరబడి మరీ కొడతాం.. ప్రధాని మోదీ హెచ్చరిక


ఢిల్లీ, అక్టోబర్ 31 (భారత శక్తి): శత్రువులకు భారత్ ఇచ్చే సమాధానం ఇప్పుడు చాలా స్పష్టంగా, బలంగా, ప్రపంచానికి కనిపించేలా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలమని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. "ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచమంతా చూసింది. ఈ రోజు పాకిస్థాన్‌కు, ఉగ్రవాద నిర్వాహకులకు భారత్ అసలైన శక్తి ఏంటో బాగా తెలుసు" అని ప్రధాని అన్నారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి, సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఆయన పేర్కొన్నారు. జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ప్రధాని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు. కేవలం బాహ్య శత్రువులకే కాకుండా నక్సలిజం, చొరబాట్లు వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా తమ ప్రభుత్వానికి పటేల్ ఆదర్శాలే మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. "2014కు ముందు దేశంలోని అనేక ప్రాంతాల్లో నక్సలైట్లు సమాంతర పాలన సాగించారు. పాఠశాలలు, ఆసుపత్రులను పేల్చివేస్తుంటే, నాటి ప్రభుత్వాలు నిస్సహాయంగా చూశాయి. మేము అర్బన్ నక్సల్స్‌పై కఠినంగా వ్యవహరించాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. గతంలో 125 జిల్లాల్లో ఉన్న నక్సల్స్ ప్రభావం ఇప్పుడు కేవలం 11 జిల్లాలకే పరిమితమైంది" అని మోదీ వివరించారు. చొరబాట్లు దేశ ఐక్యతకు పెను ముప్పుగా పరిణమించాయని ప్రధాని హెచ్చరించారు. "గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను పణంగా పెట్టాయి. దేశం బలహీనపడినా చొరబాటుదారుల కోసం పోరాడేవారు పట్టించుకోరు. కానీ దేశ భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడితే ప్రతి పౌరుడూ ప్రమాదంలో పడినట్లే. అందుకే, చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ప్రతి చొరబాటుదారుడిని దేశం నుంచి తొలగించాలని మనం సంకల్పించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వం అనే పటేల్ సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు. "ఐక్య భారతదేశంలో విభిన్న ఆలోచనలను గౌరవించాలి. అభిప్రాయ భేదాలు ఉండొచ్చు, కానీ హృదయాల్లో భేదాలు ఉండకూడదు" అని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 182 మీటర్ల ఎత్తైన పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, హాజరైన వారితో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. 2014 నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.

### మొహమ్మద్ అజహరుద్దీన్ ప్రమాణ స్వీకారం

## కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డి జిల్లా, అక్టోబర్ 31 (భారత శక్తి ప్రతినిధి): ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర కొత్త మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రముఖ క్రికెటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీ మొహమ్మద్ అజహరుద్దీన్ ని కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, అజహరుద్దీన్ కాంగ్రెస్ పార్టీకి విశేషమైన సేవలు అందించారు. క్రీడలలోనే కాదు, ప్రజాసేవలోనూ ఆయనకు విశేషమైన అనుభవం ఉంది. ఆయన మంత్రిగా నియమించబడడం రాష్ట్రానికి మేలుచేసే నిర్ణయం. పార్టీ బలోపేతానికి, యువతకు స్ఫూర్తిగా నిలుస్తారు" అని తెలిపారు.

## భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట



హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి): భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. అక్టోబర్ 17న సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సవరించింది. నాగారం సర్వే నెంబర్ 194, 195లో ఐఏఎస్, ఐపీఎస్‌లు కొనుగోలు చేసిన భూములను నిషేధిత జాబితాలో ఉంచాలంటూ సింగిల్ బెంచ్ గతంలో తీర్పు వెలువరించింది. దీనిని సవాల్ చేస్తూ పలువురు ఐపీఎస్‌లను డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఆధారాలను పరిశీలించిన డివిజన్ బెంచ్.. అవి భూదాన్ భూములు కానప్పుడు నిషేధిత జాబితాలో ఎందుకు ఉంచాలని వ్యాఖ్యానించింది. సర్వే నెంబర్ 194, 195లోని భూములు పట్టా భూములేనని కలెక్టర్ కూడా నివేదిక ఇచ్చారు. సర్వే నెంబర్ 181, 182లలో ఉన్న భూములపై మాత్రం యథాతథ స్థితి కొనసాగుతుందని డివిజన్ బెంచ్ పేర్కొంది.

*** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు నోటీసులు**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వచ్చే నెల 27న వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. బతుకమ్మ కుంట ప్రైవేట్ స్థలంలో యథాతథ స్థితిని కొనసాగించాలని గతంలో హైకోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలను పట్టించుకోలేదని సుధాకర్ అనే వ్యక్తి ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని రంగనాథ్‌ను ప్రశ్నించింది.

# వినోదమా..? విలువల పెత్తనమా..?

- తెలుగు బిగ్ బాస్ పై వెల్లువెత్తుతున్న విమర్శలు..
- యువతను పెడచెవిన పెడుతుందంటూ ఆగ్రహ జ్వాలలు..
- రేటింగ్ కోసం ఎంతకైనా తెగిస్తారా అంటున్న మేధావులు..
- అక్కడేదో జరుగుతున్నట్టు కటింగ్ ఇస్తూ.. చేస్తున్నది స్క్రిప్టెడ్ ప్రోగ్రాం..
- ముందే అన్నీ ప్రిపేర్ చేసి డ్రామా చేస్తున్నారా..?
- హౌస్ లో సీక్రెట్ కెమెరాలు వాడితే క్లోజులు, సజెషన్ షాట్లు ఎలా వస్తాయి..?
- బహిరంగ వ్యభిచారం అంటూ సీపీఐ నారాయణ ఆగ్రహం..
- వెంటనే బ్యాన్ చేసి నిర్వాహకులను శిక్షించాలంటూ డిమాండ్స్..
- ఒకే బెడ్ పై ఇద్దరు పరిచయం లేని ఆడ, మోగా ఎలా పడుకుంటారు..?
- ఈ కార్యక్రమాన్ని చూసి యూత్ ఏమి నేర్చుకోవాలి..?
- కుటుంబంలోని అందరూ ఇదే ప్రోగ్రామ్ చూస్తున్నారు.. ప్రభావితం అవుతున్నారు..
- బిగ్ బాస్ ప్రోగ్రాం పై పునరాలోచించమని కోరుతోంది " ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ ".

**వినోదం కోసమో విజ్ఞానం కోసమో ఒక టీవీ ప్రోగ్రామ్ చూస్తాం.. కానీ ఇలాంటి ప్రోగ్రాం మనకు ఏమిస్తుందో అర్ధం కాకుండా ఉంది.. ఈ ప్రోగ్రాం చూసి, గొడవపడాలా..? కక్షలు పెంచుకోవాలా..? మోసం చేయడం నేర్చుకోవాలా..? స్వార్ధపూరిత మనస్తత్వం అలవర్చుకోవాలా..? లేక అక్రమ సంబంధాలు పెట్టుకోవాలా..? పెళ్ళైనా సరే వేరే మొగవాడితో స్నేహం చేయాలా..? ఏమిటీ దౌర్భాగ్యం.. ఇలాంటి కోవలోకే వస్తుంది తెలుగు బిగ్ బాస్ షో.. యువసామ్రాట్ అక్కినేని నాగార్జున ప్రస్తుత సీజన్ ప్రోగ్రాంను హోస్ట్ చేస్తున్నాడు.. బిగ్ బాస్ అన్ని భాషల్లోనూ ప్రసారం అవుతోంది.. ఆయా భాషలకు సంబంధించిన ప్రముఖ ఆర్టిస్టులు ఆ షోని హోస్ట్ చేస్తున్నారు.. బాగానే వుంది.. మంచి రేటింగ్ తో కార్యక్రమం సాగుతోంది.. నిర్వాహకులకు దండిగానే పైకం వస్తోంది.. కానీ ఆ షోలో చేస్తున్న వెకిలి చేష్టలు ఏమిటి..? విరక్తి కలిగించే వల్గర్ ప్రవర్తనలు, బూతులు ఏమిటి..? సమాజానికి ఏమి అందించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు..? ఇప్పటికే కన్నడ భాషలో ఈ కార్యక్రమాన్ని నిలిపివేశారు.. అక్కడి ప్రజలు కాస్త విజ్ఞులు కాబట్టి మేలుకున్నారు.. తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలి అనుకున్నారు.. అయితే తెలుగులో పరిస్థితి ఏమీ మారలేదు.. సీపీఐ నారాయణ లాంటి మేధావి సైతం బిగ్ బాస్ అనే ప్రోగ్రాం బహిరంగ వ్యభిచారం.. దీన్ని బ్యాన్ చేయాలి.. హోస్ట్ నాగార్జునను, నిర్వాహకులను కఠినంగా శిక్షించాలి.. అని డిమాండ్ చేస్తున్నారంటే ఈ కార్యక్రమం ఎంత దరిద్రంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు.. ఎంత అభ్యంతరకరంగా ఉందో కూడా అర్ధం చేసుకోవచ్చు..**

(స్పెషల్ కరస్పాండెంట్)
హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి) :

తెలుగు టెలివిజన్ ప్రపంచంలో అత్యధిక చర్చలకు దారి తీసిన షో బిగ్ బాస్ అనేది వాస్తవం.. నగ్న సత్యాలు, నాటకీయ ఘర్షణలు, వ్యక్తిగత జీవితం ప్రదర్శనలు.. ఇవన్నీ ఈ షో ప్రత్యేకతలు. కానీ ప్రజలలో, రాజకీయ వర్గాల్లో, సాంస్కృతిక వర్గాల్లో ఇది తీవ్ర విమర్శలకు గురవుతోంది.

**వినోదం పేరుతో విలువల వికృతి :**

రోజువారీ ఒత్తిడికి ఉపశమనంగా బిగ్ బాస్‌ని చూసే వారు లక్షలాదిమంది ఉన్నారు.. అయితే ఇది "మనుషుల మానసిక స్వభావాన్ని తెలుసుకునే ప్రయోగం" అంటారు కొంతమంది.. అయితే అదే సమయంలో, ఇందులోని అసభ్యత, వ్యర్ధ ఘర్షణలు, నైతిక పతనం సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పెద్దలు, విద్యావేత్తలు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

**సీపీఐ నారాయణ ఘాటైన విమర్శలు :**

ఇటీవల సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ చేసిన వ్యాఖ్యలు ఎంతో చర్చనీయాంశమయ్యాయి. "బిగ్ బాస్ షోలో అసభ్య ప్రదర్శనలు, ఓపెన్ వ్యభిచారం లాంటి విషయాలు జరుగుతున్నాయి. ఇది యువతను చెడగొడుతోంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి హోస్ట్ నాగార్జున, మిగతా నిర్వాహకులకు కఠిన శిక్షలు విధించాలి అని ఆయన డిమాండ్ చేశారు.. ఈ షో సాంస్కృతిక విలువలను బలహీనపరుస్తూ, ప్రజాస్వామ్య






సమాజంలో అసహనాన్ని పెంచుతోంది అన్నారు..

ఈ షోకి హోస్ట్‌గా ఉన్న నటుడు అక్కినేని నాగార్జునపై కూడా విమర్శల వర్షం కురుస్తోంది. సాంప్రదాయ విలువలతో ప్రసిద్ధి చెందిన నటుడు ఇలా "అసభ్య కంటెంట్‌కి ముఖచిత్రం"గా నిలుస్తున్నారని కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయన అభిమానులు మాత్రం "హోస్ట్ మాత్రమే, కంటెంట్‌పై పూర్తి నియంత్రణ ఆయనకు లేదు" అని సమర్థిస్తున్నారు.

అయితే ఈ షో లాభాల వైపు సాగుతోంది.. సాధారణ ప్రజలకు వినోదం లభిస్తోంది.. ఔత్సాహిక నటీ నటులకు, కొత్త నటులకు గుర్తింపు లభిస్తోంది.. టెలివిజన్ రంగానికి టి.ఆర్.పీ. పెరుగుతోంది.. అంతే కాకుండా సాంకేతిక సిబ్బందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి..

కానీ అదే సమయంలో, ఈ లాభాల వెనుక సామాజిక నష్టం పెరుగుతుందనే అభిప్రాయం విస్తృతంగా వినిపిస్తోంది.

**ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు :**

కంటెంట్ నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు.. రియాలిటీ షోలపై మానిటరింగ్ కమిటీ ఉండాలి. అసభ్య




కంటెంట్‌పై జరిమానాలు విధించాలి..

టి.ఆర్.పీ. కోసం సంస్కృతిని నాశనం చేస్తున్న ఛానెల్స్‌పై కఠిన చర్యలు ఖచ్చితంగా తీసుకోవాలి..

పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి ఎంతుకంటే టెలివిజన్ ప్రభావం ఎలా ఉంటుందో అనే దానిపై యువతలో చైతన్యం కల్పించాలి. నిబంధనల చట్టబద్ధత తీసుకోవాలి.. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ.. ఇలాంటి రియాలిటీ షోలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.

బిగ్ బాస్ షో వినోదం అందిస్తోంది, కానీ అదే సమయంలో విలువల పతనానికి కారణమవుతోందనే అభిప్రాయం పెరుగుతోంది. వాస్తవం ఏమిటంటే సంస్కృతి మన టెలివిజన్‌ని నియంత్రించాలా? లేక టెలివిజన్ మన సంస్కృతిని మార్చేస్తుందా? అనేది ప్రశ్నార్థకంగా మారిపోయింది.. అంతే కాకుండా ప్రజలు, ప్రభుత్వం, మీడియా ఈ ముగ్గురూ కలిసి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది అంటున్నారు మేధావులు..

---

**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళ్‌రావు నగర్ డివిజన్ పరిధిలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి శ్రీమతి మాగంటి సునీతకి మద్దతుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి కార్పొరేటర్ దేదీప్య రావు భారాస నాయకులు పాల్గొన్నారు.**

**హైదరాబాద్, అక్టోబర్ 31 (భారత శక్తి ):**



## రూ. 30 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

* **కబ్జాల చెర నుంచి 4 వేల గజాల పార్కుకు విముక్తి**
* **లేఔట్ వేసిన వారే కబ్జాలకు పాల్పడిన వైనం**

హైదరాబాద్, అక్టోబర్ 31(భారత శక్తి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘటకేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ, డాక్టర్స్ కాలనీలో 4 వేల గజాల పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడింది. దీని విలువ రూ.30 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. 1985లో 26.9 ఎకరాల పరిధిలో 500 ప్లాట్లతో లేఔట్ వేసిన నాటి భూ యజమానులే ఈ కబ్జాలకు పాల్పడడం ఇక్కడ గమనార్హం. ఇదే విషయమై చౌదరిగూడలోని డాక్టర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ ఫిర్యాదును హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లేఔట్ వేసినప్పుడు 4 వేల గజాల స్థలాన్ని పార్కుగా చూపించిన వారి కుటుంబ సభ్యుల్లో ఆముదాల నరసింహ కొడుకు ఆముదాల రమేష్ తప్పుడు దస్తావేజులతో 4



వేల గజాలను 800 గజాల చొప్పున 5 ప్లాట్లుగా కులకర్ణి అనే వ్యక్తికి అమ్మేసినట్టు తేలింది. కులకర్ణి అనే వ్యక్తి వాటిని 200 గజాల చొప్పున 20 ప్లాట్లుగా చేసి రాజేష్, సోమానితో పాటు పలువురికి అమ్మేశారు. ఈ విషయమై స్థానికులు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేసారు. హైకోర్టును కూడా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఆశ్రయించారు. ఇలా దశాబ్దాలుగా పరిష్కారం కానీ సమస్యతో గత నెల సెప్టెంబరులో హైడ్రాను ప్రతినిధులు ఆశ్రయించారు. విచారణ పూర్తి చేసి, ఈ స్థలం పార్కు స్థలంగా నిర్ధారించుకున్న హైడ్రా అధికారులు శుక్రవారం ఆక్రమణలు తొలగించారు. 4 వేల గజాల పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసారు. దీంతో పార్కు కబ్జాకు తెరపడింది. ఇప్పుడు కాలనీ ప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రాకు మనసారా ధన్యవాదాలు తెలిపారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**: డిసిపి అనురాధ**

ఎల్బీనగర్, అక్టోబర్ 31 (భారత శక్తి): రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా మారాలని ఎల్బీనగర్ జోన్ డిసిపి అనురాధ అన్నారు. పోలీసు అమరవీరుల స్మారక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎల్బీనగర్ డివిజన్ లోని చైతన్యపురి, సరూర్ నగర్, ఎల్బీనగర్, నాగోల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసుల ఆధ్వర్యంలో చైతన్యపురిలో మిత్ర బ్లడ్ డొనేషన్ సెంటర్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో 50 మంది రక్తదానం



చేశారు. రక్తదానం చేసిన వారిని డీసీపీ అనురాధ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఏసిపి కృష్ణయ్య, సిఐలు కే. సైదులు, వి. సైదిరెడ్డి, కే.వినోద్ కుమార్, మక్బూల్ జానీ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతి సంవత్సరం ఈ-కేవైసీ తప్పనిసరి

## భైంసా ఇండియన్ కృపా గ్యాస్ మేనేజర్ అజయ్ పాటక్

**- కేంద్ర ప్రభుత్వ గ్యాస్ సబ్సిడీ కోసం**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 31: (భారత శక్తి): కేంద్ర ప్రభుత్వ గ్యాస్ సబ్సిడీ కోసం డొమెస్టిక్ ఎల్పీజీ వినియోగదారులు ప్రతి సంవత్సరం ఈకేవైసీ చేయించుకోవడం తప్పని సరని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేశాయి. గ్యాస్ వినియోగదారులు తమ కంపెనీ (ఇండియన్ ఆయిల్, హెచ్పీ, భారత్ పెట్రోలియం) మొబైల్ యాప్ ద్వారా ఈకేవైసీ (బయోమెట్రిక్ ఆధార్ ధ్రువీకరణ) చేయించుకోవచ్చు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్కు వెళ్లి.. లేదంటే సిలిండర్ డెలివరీ చేసే బాయ్ వద్ద ఉండే యాప్ ద్వారా కూడా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఈ సేవలు ఉచితంగా అందుతాయి. కోసం పూర్తి వివరాల http://www.pmuy.gov.in/ekyc.html వెబ్ సైట్ సంప్రదించవచ్చు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒకసారి ఈకేవైసీ చేయించడం తప్పని సరి. ఏడాదికి గరిష్ఠంగా 9 సిలిండర్లకు కేంద్రం సబ్సిడీ ఇస్తోంది. అయితే 8, 9వ రీఫిల్ సబ్సిడీని బయోమెట్రిక్ ధ్రువీకరణ పూర్తయ్యేంత వరకు కేంద్రం నిలిపి వేస్తుంది. మార్చి 31లోపు ఈకేవైసీ చేయించుకుంటే ఆ సబ్సిడీని తిరిగి చెల్లిస్తారు. లేదంటే ఆ రాయితీ శాశ్వతంగా రద్దవుతుంది. బయోమెట్రిక్ ధ్రువీకరణ చేయకపోయినా గ్యాస్ సరఫరా నిలిచిపోదు. కానీ సబ్సిడీ రాదు. యాప్, డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్, డెలివరీ బాయ్.. మూడింటిలో ఏదో ఒక పద్దతిని ఎంచుకుని ఈకేవైసీ పూర్తిచేసుకోవాలని అన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.